# కాలచక్రభ్రమణంలో

## పదములే పదార్థములుగా మారును



డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ, M.Sc. Ph.D

# కాలచక్రభ్రమణంలో పదములే పదార్థముగా మార

ఎడిటర్: పి. సీతారాముడు

వృషనామ సంవత్సరం
భాద్రపద శుక్ల పంచమి, గురువారం
23.8.2001

వెల: రు. 20.00

ప్రతులకు:

పి. సీతారాముడు,
విశ్వకర్మ పబ్లికేషన్స్
శ్రీరామ్ చిట్స్ కాంప్లెక్స్
నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం - 534 002,
ప.గో. జిల్లా. ఫోన్: 35911 (నివాసం)

డి.టి.పి.:
ఇంద్రా కంప్యూటర్స్
భీమవరం.

పబ్లిషర్స్:
విశ్వకర్మ పబ్లికేషన్స్, భీమవరం.



# మహాకాలుని చరణాల చెంత సమర్పించబడుతోన్న పుస్తక కుసుమాల పథకంలో భాగస్వాములు అవుతోన్న పరిజనులు



**గ్రూప్ ఎ : పుస్తకానికి రు. 1000/- చొప్పున ఒకటి కంటే ఎక్కువ పుస్తకాలకు స్పాన్సర్ చేసేవారు.**

(వీరు ఎన్ని పుస్తకాలకు స్పాన్సర్ చేస్తే అన్ని కాపీలు చొప్పున, ఈ ప్రయత్నంలో ప్రింటయ్యే పుస్తకాలు, వీరు ఇచ్చిన ఎమౌంట్‌కి మించకుండా, వీరికి గాని, వీరు తెలియజేసిన వారికి గాని పంపించబడతాయి).

**గ్రూప్ బి : ఒక పుస్తకానికి రు.1000/- స్పాన్సర్ చేసేవారు.**

(వీరికి గాని, వీరు కోరిన వారికి గాని, రు.1000/-లకి మించకుండా ఈ ప్రయత్నంలో ప్రింటయ్యే పుస్తకాలు పంపించబడతాయి).

ఈ గ్రూప్‌లోని భాగస్వాములు :

1. శ్రీ వి. సుబ్బారావు, పార్వతి దంపతులు, చీరాల, ప్రకాశం జిల్లా.
2. శ్రీ డి. గణపతిరాజు, సూర్యకుమారి దంపతులు, భీమవరం, ప.గో. జిల్లా.
3. శ్రీ కె. సుబ్బరామయ్య, రీడర్, ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజనీరింగ్ కాలేజి, భీమవరం.
4. శ్రీ ఎ. సీతారామాంజనేయులు, కళ్యాణి దంపతులు, గుంటూరు.
5. శ్రీ పెనుగొండ వెంకట్రావు, భువనేశ్వరి దంపతులు, వేటపాలెం, ప్రకాశం జిల్లా.
6. శ్రీ మోరపాకుల శ్రీధర్, జ్యోత్స్న దంపతులు, వేటపాలెం, ప్రకాశం జిల్లా.

**గ్రూప్ సి :** రు. 200/-లకు తక్కువ కాకుండా స్పాన్సర్ చేసేవారు. ఈ విధంగా స్పాన్సర్ చేసిన కొంతమంది పేరుతో బుక్ వెలువడును.

(వీరికి గాని, వీరు కోరిన వారికిగాని, వారు పంపించిన ఎమౌంట్‌కి మించకుండా ఈ ప్రయత్నంలో ప్రింటయ్యే పుస్తకాలు పంపించబడతాయి).

<u>ఈ గ్రూప్‌లోని భాగస్వాములు :</u>

1. శ్రీ పి. గోవిందరాజులు, బ్యాంక్ ఆఫ్ ఇండియా, పాలకోడేరు, ప.గో. జిల్లా.
2. శ్రీ కటారి సత్యనారాయణరాజు, హెచ్.ఎమ్., పాలకోడేరు, ప.గో. జిల్లా.
3. శ్రీ ఇ. శ్రీనివాసరావు, భీమవరం, ప.గో. జిల్లా.

14.10.01న జరుగబోవు మాస్టారి 54వ జన్మదినోత్సవం సందర్భంగా, వారం వారం వెలువడుతోన్న ఈ పుస్తకాల వలెనే, ఒక ఉపన్యాసంతో కూడిన కొన్ని ప్రత్యేక పుస్తకాలను ప్రచురించటానికి సంకల్పించడమైనది.

ఒక్కొక్క పుస్తకానికి రూ. 1000/- చొప్పున స్పాన్సర్ చేసి, మాస్టారి జన్మదినం నాడు వారికి సమర్పించగలరు. ఈ విధంగా స్పాన్సర్ చేసినవారికి, వారు స్పాన్సర్ చేసిన పుస్తకం యొక్క 24 కాపీలు కూడా ఇవ్వబడతాయి.

సాధ్యమైనంత ఎక్కువగా ఈ ప్రయత్నంలో భాగస్వామ్యము వహించవలసినదిగా పరిజనులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

సీతారాముడు



ఈ 2వ పుష్పాన్ని సమర్పించిన వారు:

శ్రీ దండు గణపతిరాజు, సూర్యకుమారి దంపతులు, భీమవరం.

## తదుపరి పుష్పాలు

### 3వ పుష్పం - జరిగిపోయిన కల్కి అవతరణను గుర్తించండి

సమర్పణ: శ్రీ కె. సుబ్బరామయ్య, రీడర్, ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజనీరింగ్ కాలేజి, భీమవరం.

### 4వ పుష్పం - గురుపరంపరయే కల్కి అవతరణ

సమర్పణ:
1. శ్రీ పి. గోవిందరాజులు, బ్యాంక్ ఆఫ్ ఇండియా, పాలకోడేరు, పశ్చిమ గోదావరి జిల్లా.
2. శ్రీ కటారి సత్యనారాయణరాజు, హెచ్.ఎమ్., పాలకోడేరు, పశ్చిమ గోదావరి జిల్లా.

### 5వ పుష్పం - రహస్య జ్యోతిర్విద్య

సమర్పణ:
1. శ్రీ ఎ. సీతారామాంజనేయులు, కళ్యాణి దంపతులు, గుంటూరు.

INSTITUTE OF CONSCIOUSNESS TECHNOLOGY

SAPTARISHI ASHRAMAM, VENUGOPALANAGAR, GUNTUR - 522 004.

## 5.8.01న డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు అందించిన కరదీపిక.

ప్రకృతిలో సహజముగా ఎవరూ ఏమీ చెప్పకుండా అంతఃస్ఫూర్తితో వచ్చే విద్య లేక జ్ఞానము పరావిద్య. దీనికి ప్రకృతియే గురువు. అపరా విద్యలను మర్చిపోతూవుంటాం, మళ్ళీ నేర్చుకుంటూవుంటాం. కాని పరా విద్య నిరంతరం పనిచేస్తూనే ఉంటుంది. నువ్వు మర్చిపోయినా ఆ విద్య (ప్రకృతి ధర్మము) నిరంతరము పనిచేస్తూ, ప్రకృతిలోని అణువునుంచి బ్రహ్మాండము వరకు గల సమస్తాన్నీ ఆ ప్రాకృతిక నియమాల అనుసారము తీర్చిదిద్దుతూనే ఉంటుంది.

సంపూర్ణ సృష్టి, ఖనిజ, వృక్ష, జంతు స్థాయిల నుంచి ప్రాకృతిక ధర్మానుసారము ఎదుగుతూ, తర్వాత దేశకాల వ్యవస్థకి లోబడి, మానవీయ చేతనత్వము పొంది, ఆ పైన అశరీర చేతనత్వాల క్రమబద్ధమైన వికాసముల దేవతాస్థాయిలను (ఇక్కడ దేవతాస్థాయిలు అనగా స్వయం ప్రకాశములగు చేతనత్వము అని అర్థము) అధిగమిస్తూ, సర్వజ్ఞ, సర్వవ్యాపక, సర్వసమర్థ మైనటువంటి అఖండ చేతనగా మారుతుంది. ఈ సర్వజ్ఞ, సర్వవ్యాపక, సర్వసమర్థ చేతనత్వము అన్ని చోట్లా వ్యాపించి, (ఇందుగలడందు లేడని సందేహము వలదు) లయస్థితి (నిద్రాస్థితి), సృష్టించే స్థితి (బ్రాహ్మీస్థితి), సృష్టించిన సృష్టిని ప్రాకృతిక నియమానుసారము జీవించేటట్లు చేసే స్థితి (వైష్ణవీ స్థితి) గా మానవశరీరంలో రూపొందుతుంది. దీనిని తెలియజేసేదే చేతనత్వ విద్య లేక పరావిద్య లేక అంతఃప్రబోధముతో అవగాహనకి వచ్చే

విద్య (ఇన్ట్యూషన్). సృష్టిలో ఇది వరకు తెలుపబడిన విద్యలు (లయం అయిపోయినవి), ఇప్పుడు నూతనంగా చెప్పబడుతున్న విద్యలు (బ్రహ్మ), ఒక విశిష్టమైనటువంటి బోధనా పద్ధతిలో రూపుదాల్చి ఒక మూసలో పడి పోయినటువంటి విద్యలు (విష్ణు), అన్నీ ఆ అఖండ చేతనత్వము నుంచి ఆవిర్భవించి, కొంతకాలంఉండి, లయంఅవుతూవుంటాయి. ఈ చేతనత్వ విద్యను "ఉన్నది" అని ముందు బయట నుంచి తెలుసుకొని, ఆ విద్యను అవగాహన చేసుకోవడానికి కావలసిన దేశకాల పరిస్థితులకు లోనైనటువంటి సంస్థలను ఏర్పరచుకొంటారు. ఈ పరావిద్యను నేర్చుకొనేటటువంటి వ్యక్తులకు, పునర్జన్మలు మరియు కర్మ సంబంధమైనటువంటి, ప్రాకృతిక నియమాలను పరిపూర్ణంగా తెలిపి, దేశకాల పరిస్థితులలో దానికి అనుగుణ్యం గా జీవితాన్ని దిద్దుకుంటూ, ఒక విరాట్ సమూహాన్ని ఏర్పరచుకొని, ఆ విరాట్ సమూహంలో భాగంగా జీవిస్తూ, "సర్వమావృత్య తిష్ఠతి" అన్న చేతనత్వములో అంతర్ముఖులుగాఉంటూ బహిర్ముఖప్రవృత్తి కొనసాగిస్తూ ఖండ రహితమైన చేతనత్వాన్ని పొందించేదే గురుపరంపర లేక పురుషసూక్త, శ్రీసూక్తములు. ఈ చేతనత్వ విద్యను, గురుగీతను అధ్యయనం చేస్తే చాలా స్పష్టంగా అవగాహన లోకి తెచ్చుకోగలుగుతాము. మొత్తము ఈ అఖండ చేతనత్వము యొక్క అవగాహన ఈ క్రింది శ్లోకాలలో వస్తుంది.

**గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః**
**గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీగురవేనమః ఇది శ్రీసూక్తము.**

**దేశ, కాలములలో ఉన్నది బహిర్ముఖము.**

**అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్**
**యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః ఇది పురుషసూక్తము.**

**కాలాతీతము, అంతర్ముఖము.**

అఖండ చేతనత్వము దేశ, కాల పరిస్థితులలోనికి ఇమిడే చేతనత్వంగా ఎలా మారుతుందో తెలిపేది మంత్రపుష్పము.

ఈ త్రిపుటిలో

1. పురుషసూక్తము - అఖండచేత్వనత్వము (లైఫ్).

2. మంత్రపుష్పము - లైఫ్‌కి పదార్థానికి మధ్య సంబంధము లేక చేతనత్వము (కాన్షియస్‌నెస్).

3. శ్రీసూక్తము - పదార్థ విజ్ఞానము (మేటర్).

ఈ త్రిపుటులను పరిపూర్ణంగా అవగాహన చేసుకోవడమే దేవతా విద్య లేక దేవాలయాలలో చెప్పే విద్య. ప్రతీ వ్యక్తీ ఈ విద్యను నేర్చుకొని తన పాత్ర యొక్క విశిష్టతను ప్రపంచంలో గుర్తుంచుకుంటూ, తన కున్న స్థితి నుంచి స్వయం ప్రకాశకుడిగా జీవించటం (సూర్యాం),

అవగాహన ఉన్న వాళ్ళ మీద తన ప్రభావం వల్ల కొంత వెలుగుని చొప్పించటం (వీరు చంద్రాం),

ఆ వెలుగు ఇంకా ప్రస్ఫుటం కానటువంటి చేతనత్వాలు (పృథ్వీం),

అనే త్రిపుటుల సమన్వయమే చేతనత్వ విద్య.



# కాలచక్రభ్రమణంలో

# పదములే పదార్థములుగా మారును

(గుంటూరు, సప్తఋషి ఆశ్రమంలో, సప్తఋషి వేద విశ్వవిద్యాలయము విద్యార్థులకు 24.10.99 సాయంత్రం 6.25 నుండి 7.25 వరకు ఇచ్చిన మార్గదర్శనము)

- సాధకులకు కొన్ని సూచనలు
- పదము పదార్థముగా మారుట - ద్వాదశ రాశులు
- పిండాండ - బ్రహ్మాండ సమన్వయం
- చంద్రమండలంలో మానవజాతి యొక్క అంకురార్పణ
- మాస్టర్ మౌర్య మాస్టర్ కెతౌచ్.
- అలంకారము మానవ శరీర పదార్థముగా మారుట
- మానవీయచేతనత్వం ఏర్పడే 3 రకాల పరిస్థితులు
- ఒక సెకండ్‌కి, మరో మరో మన్వంతరాలకి సమన్వయం
- గురువులు - మంత్రదీక్ష

# కాలచక్రభ్రమణంలో

# పదములే పదార్థములుగా మారును

(గుంటూరు, సప్తఋషి ఆశ్రమంలో, సప్తఋషి వేద విశ్వవిద్యాలయము విద్యార్థులకు 24.10.99 సాయంత్రం 6.25 నుండి 7.25 వరకు ఇచ్చిన మార్గదర్శనము)

ఓం ............ ఓం ............ ఓం ............

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీగురవేనమః

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

ఓం భూర్భువః స్వః హ్రీం శ్రీం క్లీం
తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి
ధియోయోనః ప్రచోదయాత్ హ్రీం శ్రీం క్లీం ఓం
క ఏ ఈ ల హ్రీం హ స క హ ల హ్రీం స క ల హ్రీం శ్రీం

ఓం ద్రాం శ్రీకృష్ణశ్యామ కమలనయన
దత్తాత్రేయాయ శరణం మమ ద్రాం

మహాకాల చక్రవర్తి సామ్రాజ్యస్థాపన! కొన్ని సూచనలు ఈ పూర్ణిమ నుంచి గుర్తుంచుకోండి. మీ యొక్క రియాక్షన్ బట్టి క్లాసులు ఉంటాయి. రియాక్షన్ మాత్రం కరెక్ట్‌గా లేదు. కొన్ని సూచనలు నేను మీకు ఇవాళ చెప్తున్నాను. ఆ సూచనలు మీరు తు.చ. తప్పకుండా పాటించగలుగుతే క్లాసులు ఉంటాయి. లేకపోతే ఉన్న క్లాసుల్ని మీరు ఎడ్జస్ట్ చేసుకుంటూ ఉండండి, మీరు ఎదిగిన తరవాత క్లాసులు తీసుకుందాం. కాని సాయంత్రం క్లాసులు జరుగుతాయి. అది మీ కోసం కాదు. మిగతా వాళ్ళ కోసం.

మీకు చెప్తోన్న ఈ క్లాసులు యొక్క ఉపయోగము, మహాకాల చక్రవర్తి సామ్రాజ్యస్థాపన కార్యక్రమము నెరవేరాలి, దాంట్లో మీరు కూడా భాగస్వాములు కావాలి అనుకుంటే,

**ప్రొద్దున్న చెప్పిన పని సాయంత్రానికి సాయంత్రము చెప్పిన పని**
**రెండో రోజు ప్రొద్దున్నకి పూర్తయిపోతూవుండాలి.**

ఇంతకీ ప్రొద్దున్న చెప్పిన ఆ లలితా సహస్రనామంలోని శ్లోకాలు ఎంతమంది చూశారు? ప్రొద్దుట ఏదో చెప్పినట్టు ఉన్నాన్నేను. చూడలేదు, శుభం. వైర్లు అవీ పెడుతూన్నప్పుడు పెర్‌ఫెక్ట్‌గా ఉండాలి అని చెప్పాను. ఇప్పుడు నేను చెప్పగానే ఎలా వచ్చింది ప్లగ్? ఎందుకు వైర్లు అలా పెట్టారు?

**కోరిక ఒకటే సరిపోదు. మీ కోరిక ఆచరణలో కనిపించాలి.**

సాయంత్రం మెడిటేషన్ తరవాత, ప్రొద్దుట మెడిటేషన్ .తరవాత జరిగే క్లాసులు మాత్రం జరుగుతూవుంటాయి. అది కాకుండా మీకు ఎక్స్‌ట్రా క్లాసులు కావాలి అనుకుంటే, మీరు సబ్జెక్ట్ అవగాహన చేసుకోవాలి అనుకుంటే, ప్రొద్దున చెప్పిన సూచనలు సాయంత్రము, సాయంత్రం చెప్పిన సూచనలు ప్రొద్దుటకి మీ అంతట మీరు పూర్తి చేసి నాకు చూపిస్తేనే అవి ఉంటాయి. మళ్ళా నేను మీరది చదివారా, లేదా అని అడిగే ఓపికల్లేవు

నాకు. అది చికాకు వల్ల కాదు. నాకు పనులు చాలా ఎక్కువున్నాయి.

**మీకు చెప్పానుకదా, మీకు కనిపించే దానికంటే లోతైన పనులు చాలావుంటాయి. మిమ్మల్ని కావలాకాస్తూ కూర్చోవటానికి నాకు ఎక్కడ టైముంది?**

అంటే, మీరు తప్పు చేస్తున్నారు అనికాదు. మీ స్థాయి బట్టి మీరు చేయండి. మీరు తప్పు చేస్తున్నారు అని నేనేం అంటంలేదు, మీ స్థాయిని కించా పర్చటంలేదు. నేను[1] సర్టిఫికెట్ నుంచి, డిప్లొమానుంచి, డిగ్రీ నుంచి, పోస్ట్ గ్రాడ్యుయేషన్‌కి ఎదిగిపోతున్నప్పుడు, నాతో పాటు మీరు ఎదగగలిగితే ఎదగండి. లేకపోతే సర్టిఫికెట్లు, డిప్లొమాలు మీరు చేసుకుంటూవుండండి, అభ్యంతరం ఏం లేదుకాని, ఆ టైమే మీకు నేను కనిపిస్తాను, మాట్లాడతాను ఇంక.

ఎక్స్‌ట్రా ఎద్దైనా మీరు చేస్తే, చెప్పింది చెప్పినట్టు చేస్తే ఫలితాలు ఉంటాయి. లేకపోతే టైమ్ చాలా తక్కువ ఉంది అని చెప్పానుకదా! అంచేత టైమ్ వేస్ట్ చేసుకోవటానికి టైమ్ లేదు. మిమ్మల్ని బుజ్జగించి, మీకు అవగాహన అయ్యేటట్టు చెప్పటానికి టైమ్ లేదు. ఆ సీరియెస్‌నెస్ మీరు అర్థం చేసుకోవాలి. అంచేత సూచనలు గుర్తుంచుకోండి.

ఈ మహాకాల చక్రవర్తి సామ్రాజ్యస్థాపనలో[2] చాలా ప్రముఖ పాత్ర కాలచక్రము యొక్క భ్రమణము మీద ఆధారపడివుంటుంది. దీని గురించి

1. 1999లో మాస్టారు సప్తఋషి వేద విశ్వవిద్యాలయాన్ని స్థాపించి, తద్వారా సోలార్ కాన్షియస్‌నెస్‌లో సర్టిఫికెట్, డిప్లొమా, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు నిర్వహించారు.

2. ఏ నియమాలు ఆధారంగా ఈ బ్రహ్మాండము యావత్తు సువ్యవస్థిత, సునియోజిత రీతిలో నడుస్తోందో, ఆ నియమాలు ఆధారంగా జీవించగలిగే, ఒకే విశ్వము, ఒకే ధర్మము, ఒకే భాషతో కూడిన ఒక నూతన సమాజాన్ని నిర్మించటము.

జ్యోతిశ్శాస్త్రంలో లిప్తలు అని, ఘటికలు అని, విఘడియలు అని రకరకాలుగా ఉంది, అది మీరు నోట్ చేసుకోవాలి. అది నోట్ చేసుకొని నాకు రేప్రొద్దున్న క్లాసులో చూపిస్తే, వాళ్ళకి ఎక్స్ట్రా క్లాస్, చూపించిన వాళ్ళకి.

నేను చెప్పానుకదా, ఖచ్చితంగా నైట్ అండ్ డే మీకు చెప్తానుకాని, ఇలా చెప్పను. చెప్పిందే చెప్పటానికి టైమ్ ఎక్కడుంది? నో టైమ్ ఫర్ ఇట్. అది చూసుకోండి. కాని మీరు క్లాసుకి వచ్చి వినొచ్చు. దానికేం అభ్యంతరం? కాలక్షేపం చేసుకోండి, దానికేముంది? నో అబ్జెక్షన్ ఫర్ ఇట్. కాని వింటే సంస్కారాలు ఏర్పడతాయి ఏమో, అభ్యంతరం ఏం లేదు వింటానికి.

కాని కాస్త సీరియెస్‌గా, ఆ యూనివర్శిటీ టైమింగ్స్‌లో నేను ఏదైనా మీకు క్లాసులు తీసుకోవాలి అనుంటే, ఇప్పుడు నేను మళ్ళా చెప్తూవుంటాను, స్పీచెస్‌లో మీరు ఏం పట్టుకోవాలో. దాన్ని మీరు వెతుక్కోవాల్సిందే. దాన్ని వెతుక్కోవటానికి నేను ఇంకొక్క ఆప్షన్ ఇస్తున్నాను నేను. నా దగ్గర ఉన్న పుస్తకాలన్నీ కూడ ఇక్కడ లైబ్రరీలో పెడదాం అనుకొంటున్నాను. ఇక్కడ లైబ్రరీలో వీలుపడకపోతే, మీరే చూడాలి ఏదో రూమ్. వాటిని మొత్తం క్లాసిఫై చేసి, లైబ్రరీలాగా అరేంజ్ చేయగలిగే బాధ్యత తీసుకోగలిగే వాళ్ళు ఎవరైనా ఉంటే, ఇవాళ రాత్రి అన్నీ ట్రాన్స్‌ఫర్ చేసేస్తాను, మీకు బుక్స్ అన్నీ దొరుకుతాయి. ఏ బుక్కూ ఆ గదిలోంచి బయటకు వెళ్ళకూడదు. ఈ ఆఫర్ మళ్ళీ నేను ఇవ్వను. మీరు రేపు సాయంత్రం లోపల ఇది చేసేసుకోవాలి.

ఇక్కడి లైబ్రరీలో[1] వీలు దొరికిందా, ఓ.కె. దొరకలేదు, ఇంకొకచోట చూసుకోండి. అర్థమైంది కదా! అంచేత మరి మాకు పుస్తకాలు లేవు మాష్టారూ, మేము ఎక్కడనుంచి చూస్తాం? మీకు పుస్తకాలన్నీ మీముందు పడేస్తాను. కాని ఒకచోటే. మీ ఇంటికి తీసుకెళ్ళిపోయి పెట్టుకుంటామంటే ఒప్పుకోను. మీరు చెయ్యవలసినటువంటిది ఏంటి? ఆ కాలము ఆ యొక్క వృత్తాన్ని

1. వేణుగోపాల నగర్ కాలనీ లైబ్రరీ

అర్థం చేసుకోండి. ఏం చెప్పానో మననం చేసుకోండి, డిస్కస్ చేసుకోండి. కష్టమే చెప్పింది అర్థం అవటం. దాని గురించి నేను మిమ్మల్నేం బ్లేమ్ చెయటంలే.

**మీకు అర్థం కాకపోతే తప్పు లేదు కాని,**
**చెప్పింది చూడకపోవటం తప్పు.**

లలితా సహస్రనామంలోని అమృతత్వం యొక్క ఆ శ్లోకాన్ని నేను కావాలనే పూర్తిగా చెప్పలేదు పొద్దున్న. మరి మీరు చూసుకోకపోతే మీకేం ఇంట్రస్ట్ ఉన్నట్టు? ఇక్కడెందుకుండటం మీరు? ఏదో వాళ్ళు వస్లు చేసుకుంటూ కాలక్షేపం చేసుకునే వాళ్ళ గురించి నాకు పెద్ద బాధ లేదు కాని, బయట నుంచి మిమ్మల్ని తీసుకొచ్చి ఇక్కడ ఆశ్రమంలో కూర్చోపెడితే, అంటే మీకేం అర్థమైనట్టు ప్రొద్దున్న నేను చెప్పింది? అంటే మళ్ళా మీరు ఆ కేసెట్ వినరన్నమాట. మళ్ళీ మళ్ళీ మీరు వినాలి.

అది నేను మిమ్మల్ని తప్పు పట్టటంలేదు కాని, టైమ్ లేదు. డిశంబర్ 99 లోపల నేను 18 పురాణాలు, 18 ఉపనిషత్తులు, 4 వేదాలు పూర్తి చేసెస్తాను. మీరు ఆ స్పీడ్ అందుకోగలిగితే చాలా మంచిది. అసంభవం మాత్రం ఏదీ కాదు. ఏదీ అసంభవం కాదు. ఎంచేత? ఊ ఊ ఊ లో కోట్ల కోట్ల సంవత్సరాలు దాటిపోతాయి ఒకే రోజులో చెప్పాను మీకు అది. దాన్ని ఎలా పట్టుకోవాలి? సైకిలింగ్ ఎలా వస్తుంది? నేను ఎన్ని కబుర్లు చెప్తే సైకిలింగ్ వస్తుంది మీకు? ఏం చెయ్యాలి మీరు? సైకిల్ మీద ఎక్కి తొక్కెయ్యటమే. పడితే పడతాం. అది మీరు అర్థం చేసుకోవాలి.

ఇక్కడున్న వాళ్ళకి నేను చెప్తున్నాను నేను. బయట ఉన్న వాళ్ళకి నేనేం చేసేది? వాళ్ళు గూడా శ్రమ పడగలుగుతే చాలా ఆనందమే. అప్పటికీ నేను కొంతమందికి ఏం చెప్తాను, ఇక్కడ నేను చెప్పినటువంటి విషయాలు టేప్ ద్వారా కాని, దాని ద్వారా కాని అందించేసేటటువంటి బాధ్యత ఇవ్వండి

అంటే, వాళ్ళు ఇల్లు తుడుస్తూ కూర్చుంటారు, బట్టలు ఉతుకుతూ కూర్చుంటారు. ఇంక నేనేం చేసేది? వాళ్ళను బట్టలే ఉతకమంటాను. నేను చేసేదేముంది అంతకంటే?

ఈ విషయాలు మీకు అందాలి కదా, హైదరాబాద్‌లో ఉన్నవాళ్ళకి తెలియాలి. ఎలా తెలుస్తుంది? ఎవరికో ఒక్కొళ్ళకి ఇక్కడ బాధ్యత ఇవ్వాలి కదా, ఆ బాధ్యత స్వీకరించేవాడు నాకు ఎవడూ కనిపించటంలే. కాని చెప్పకుంటూపోతాను. డిశంబర్ 1999 వరకూ మాత్రము నా గొంతుక మూగబోదు. దాని తర్వాత ఆగిపోనూవచ్చు, చెప్పావచ్చూ. ఇట్స్ ఆల్ డిపెండ్స్ ఆన్ యూ ప్యూపుల్. కాని అది చెప్పేది ఎందుకో అర్థం చేసుకోండి.

**కాలచక్రము యొక్క భ్రమణమే పదమును పదార్థముగా మార్చును.**

ఇది నేను గత మూడు క్లాసులు నుంచి చెప్తున్నాను. అవగాహన చేసుకోండి ఇది. అంత ఈజీగానే అర్థమైపోతే దీనిని బ్రహ్మవిద్య అని ఎందుకు అంటారు! అంచేత మాకు అర్థం కాలేదు మాష్టారూ! ఏమీ కంగారు పడకండి. లక్ష సార్లు చెప్తాన్నేను. ఈ జన్మలో మనకు అర్థం కాకపోతే ఇంకో జన్మ ఎత్తి అర్థం చేసుకుందాం. కాని మీ ప్రయత్న లోపానికి నేనేం చేస్తాను?

ఇప్పుడు చెప్పింది ఇక్కడకొచ్చినాక, ఇక్కడ ఉన్నవాళ్ళు మరి దాన్ని చూసుకోవాలిగా, సిన్సియర్‌గా ఉన్నవాళ్ళు. మాకు ఆ పన్లు ఉన్నాయి! పన్లు అందరికీ ఉంటూనే ఉంటాయి. సరే ఇప్పుడు చెప్పింది అర్థం చేసుకోండి, ఏం చెప్పాను నేను?

**కాలము యొక్క భ్రమణమే పదమునకు పదార్థముగా మార్చేటటువంటి పరిస్థితులు ఏర్పరుస్తుంది.**

**పరిస్థితులను ఏర్పరుస్తుంది.**
**ఆ పరిస్థితుల్లో అది దిగుతుందా, దిగదా అనేది చెప్పలేం.**

కొంతమందికి చేయగానే ఫలితాలొచ్చేస్తాయి, కొంతమందికి చేయ గానే ఫలితాలు రావు. దానికి కారణం ఏమిటీ అంటే,

**వాళ్ళ శరీరంలో ఉన్నటువంటి ద్వాదశరాశుల యొక్క అనుకూలత. వాళ్ళు ఉన్నటువంటి ఊరిలో ఉన్నటువంటి ద్వాదశరాశుల యొక్క అనుకూలత సింక్రనైజ్ అవుతాయి.**

మళ్ళీ అర్థం చేసుకోండి. అది గత మూడు రోజులుగా చెప్తొన్నదే, మనం ఇంకా చాలాసార్లు చెప్పుకోవాల్సివస్తుంది అది, అనేకరకాలుగా. అర్థమైపోతే ఏంలేదు అందులో కాని అర్థం కానంతవరకూ చాలా కష్టంగా ఉంటుంది. ఏంటది?

**ఉన్మేషనిమిషోత్పన్న విపన్నభువనావళి. మీరు కళ్ళు ఎప్పుడు మూసి తెరిసినా సృష్టి వస్తూవుంటుంది, పోతూ ఉంటుంది.**

ఎప్పుడైనా సరే. ఉదాహరణకు నేను ఇలా ఇలా ఇలా పది సార్లు కళ్ళు మూసి తెరిశాననుకోండి, పదిసార్లు సృష్టి ఏర్పడుతుంది, పదిసార్లు సృష్టి లయమవుతుంది. ఇది మీకు అర్థం అవ్వాలి. మీకు తెలీటంలేదు అంతే. న్యూతిర్లబ్ధ్వా, అంతకంటే ఇంకేంలేదు అక్కడ. మీరు అవగాహన చేసుకోవాలి. ఎప్పుడు మీ రెప్పలు మూతపడినా, సృష్టి వస్తూవుంటుంది, సృష్టి లయమైపోతూ ఉంటుంది. అంచేత దేవతాశక్తులు ఏం చేస్తాయి? సృష్టి ఆదిలో బ్రహ్మ యొక్క సంకల్పానుసారము వాళ్ళు ఏం చెయ్యాలి? సృష్టి కార్యక్రమాలు చెయ్యాలి. వాయుదేవుడు వాయుదేవుడువలే పనిచెయ్యాలి, వరుణదేవుడు వరుణదేవుడు వలే పని చేయాలి, అగ్నిదేవుడు అగ్నిదేవుడువలే పని చేయాలి.

షిర్డీసాయి దగ్గర వినాయకుడు, హనుమంతుడు ఉంటారు. వెంకయ్యస్వామి దగ్గరా అంతే, వినాయకుడు, హనుమంతుడు ఉంటారు.

ఎందుకు చెప్పానో ఇది, దీన్ని జాగ్రత్తగా అర్థంచేసుకుందాం మనం. మళ్ళా మర్చిపోతే మీరు నన్ను అడగండి తరవాత ఈ పాయింట్. ఏం చెప్తున్నాను నేను, వాయుదేవుడు వాయుదేవుడువలే పనిచేయాలి, అగ్నిదేవుడు అగ్ని దేవుడువలే పనిచేయాలి. ఎప్పుడు? సృష్టి ఆదిలో. మొదలెట్టేశాడు, పంచ మహాభూతాలు ఏర్పడ్డాయి. పంచభూతములు కాదు, పంచ మహా, మహా అనే పదం గురించి నేను మీకు చాలాసార్లు చెప్పాను కదా! "మహా" అనేది సమిష్టి. వ్యక్తిగతమైనది కాదు, టొటాలిటీ.

**మన శరీరంలో ఉన్నటువంటిది గణపతి,**
**సమిష్టిగా ఉన్నటువంటిది మహాగణపతి.**

మన శరీరంలో ఉన్నటువంటి విష్ణువు, సమిష్టిగా ఉన్నటువంటిది మహావిష్ణువు. ఆ యాంగిల్‌లో చెప్తున్నాను నేను. పంచమహాభూతాలు ఏర్పడిన తరువాత ఆ భూతాల యొక్క సబ్‌డివిజన్, సబ్‌డివిజన్, సబ్‌డివిజన్, సబ్‌డివిజన్ అవుతూ 49 రకాలైనటువంటి కణాలు ఏర్పడతాయి. ఏర్పడిన తరవాత వాళ్ళు కళ్ళు మూయ్యకూడదు. కళ్ళు మూస్తే ఏమవుతుంది? మళ్ళా లయమైపోతాయి. అంచేత దేవతలు కళ్ళు మూయ్యరు. మూసారంటే మొత్తం పోయే, సృష్టిపోయె. దేవతలు అనిమేషులు అనటానికి కారణం అది.

**ఆ అనిమేషత్వము మీకు ఆవు యొక్క కళ్ళల్లో కనిపిస్తుంది.**

మీరు జాగ్రత్తగా గమనించుకోండి. ఆవుని ఎందుకు ఇక్కడ పెట్టుకున్నాం మనం? ఉపయోగించండి దాన్ని. ఎందుకు పెట్టారనిగూడా ఎవరూ అడగడు. కాని వదలనుగా నేను. మిమ్మల్ని కోంపడో, తిట్టో, రక్కో, కొట్టో, బ్రతిమాలుకునో ఏదో ఒకటి చేస్తా. అప్పటికీ వినకపోతే నేనేం చెయ్య గలిగేది? అంచేత ఆ ఆవు యొక్క అనిమేషత్వము, ఆవు యొక్క కళ్ళల్లోకి చూడండి, చాలా స్థిరంగా ఉంటాయి ఆ కళ్ళు. అలా అలా అలా తిరగవు. ఒకసారి అబ్జర్వ్‌చేయండి వాటి కళ్ళని. అన్ని జంతువుల యొక్క కళ్ళని

మీరు అబ్జర్వ్ చేయటం నేర్చుకోండి. అవు యొక్క కళ్ళు మూతపడవు అనటంలేదు నేను, స్థిరత్వము! అదీ జంతువే కదా, అంచేత వాటికి అనిమేషత్వము వచ్చేస్తే ఇంకేం? అది కాదక్కడ. అక్కడ మీరు చూడవలసింది ఏంటంటే, ఆ స్థిరత్వము, స్టడీనెస్, ఫిక్సిటీ.

అంచేత ఈ మహాకాల చక్రవర్తీ యంత్రంలో మీరు గమనించు కోవలసినటువంటి పిండాండ - బ్రహ్మాండ సమన్వయాన్ని ఖచ్చితంగా అర్థం చేసుకోండి. దానికి అర్థం చేసుకోవటానికి నేను ఒక ఉదాహరణ చెప్పాను నేను మీకు.

సెకండ్స్ ముల్లు 60 సార్లు గిర్రన తిరిగిపోతుంది, నిమిషాలు ముల్లు ఒకసారి తిరుగుతుంది. ఎప్పుడు తిరుగుతుంది అది? ఇది 60 సార్లు తిరుగుతేనే. ఇది 60 సార్లు తిరక్కపోతే ఆ నిమిషం ముల్లు తిరగదు. నిమిషము ముల్లు 60 సార్లు తిరుగుతే, గంటల ముల్లు ఒక్కసారి తిరుగుతుంది. అది ఎప్పుడు ఒకసారి తిరుగుతుంది? ఇది 60 సార్లు తిరుగుతేనే. అలాగే ఈ గంటల ముల్లు 24 సార్లు తిరుగుతే ఒకరోజు అవుతుంది. కదా! అలాంటివి 365 రోజులు అవుతే ఒక సంవత్సరం అవుతుంది. ఇంక తరవాత అన్నీ సంవత్సరాలే. కోట్లు కోట్లు అనుకోవటమే తప్ప అంతా గూడా ఈ కాలచక్రములో ఇమిడి ఉంటాయి.

చక్రము యొక్క ఉదాహరణ ఏం చెప్పాను నేను? ఏదైనా ఒక పదార్థాన్ని సృష్టిస్తే, సృష్టింప చెయ్యదలుచుకుంటే అది చక్రీయభ్రమణము లోనే ఉండాలి. పాటర్స్ వీల్, కుమ్మరివాడు ఒక ఏదైనా, ఏ వస్తువును తయారుచెయ్యదల్చుకున్నా కండిషన్ ఏంటి? చక్రం తిరుగుతూ ఉండాలి. అంచేత ఈ సంపూర్ణ సృష్టి స్థిరముగా ఉండాలి అంటే చక్రం తిరుగుతూ ఉండాలి. ఎంత వరకూ స్థిరముగా ఉండాలి? ఆ కాలాన్ని గూడా మీరు జాగ్రత్తగా లెక్కపెట్టుకోండి. మన్వంతరం.

మన్వంతరం అంటే ఏంటి? 71, కొన్ని పుస్తకాల్లో 72 అని ఉంది. రెండూ కరెక్టే, లెక్కబట్టి. అంచేత అన్ని మహాయుగాలు పూర్తవ్వాలి. 72 మహాయుగాలు పూర్తయితే ఒక మన్వంతరం పూర్తవుతుంది. అలాంటి 14 మన్వంతరాలు పూర్తవుతే, ఆ బ్రహ్మగారికి ఒక రోజు. ఇప్పుడు మన్వంతరం అంటే ఎంతో మీరు లెక్క వేసుకోండి తరవాత మెల్లిగా. ఇది కూడా ఒకసారి చెప్పాను, ఎవడూ లెక్కవేసివుండడు. నేను చెప్పానంతే లెక్కవేసుకోండి అని. చెప్పానుకదా, వేసుకోండి అది. వేసుకుంటే మంచిదమ్మా.

అంచేత 4,32,000 సంవత్సరాలు ఒక కలియుగం. ఇప్పుడు మనం కలియుగంలో ఉన్నాం. దానికి రెట్టింపు ద్వాపర. దానికి 3 రెట్లు త్రేతా, దానికి 4 రెట్లు కృతయుగం. ఈ 4 యుగాలు కలుస్తే ఒక మహా యుగం. ఇలాంటివి 72 గడవాలి. అప్పుడొక మన్వంతరం. అలాంటివి 14 పోవాలి. అప్పుడు బ్రహ్మకి ఎంతవుతుంది? ఒకరోజే. పగలు, అహం. మళ్ళా అంతకాలమూ అయితే రాత్రి. అప్పుడొక రోజు అవుతుంది. అంతే. ఇప్పుడు నేను చెప్పినది, మోర్నింగ్ టైమ్, డే టైమ్. దీనికి ఈక్వల్‌గా నైట్ టైమ్ కూడా ఉంటుంది కదా! ఇలాంటివి 100 సంవత్సరాలు గడుస్తే, అప్పుడు పాపం బ్రహ్మగారు రిటైర్ అవుతారు. అంతవరకు ఆయన కళ్ళు మూయడు. ఆయన కన్ను మూసాడో, ఫినిష్! మూయడు ఆయన.

కాని ఆయన మూయగానే ఒకడు రెడీగా ఉన్నాడు అప్పుడే. అప్పుడే రెడీగా ఉన్నాడు. ఇప్పుడు ప్రెసిడెంట్ అమెరికా ఎలక్షన్స్‌లో ప్రెసిడెంట్ ఎలక్ట్ అని ఉంటాడు. వీడు దిగగానే, కాలచక్రంలో వాడు ఎక్కుతాడు. మీకు తెలుసుకదా, బ్రహ్మ ఎలక్ట్ ఎవడో, ఇంద్రా ఎలక్ట్, బ్రహ్మ ఎలక్ట్, ఇవంతా మన పురాణాల్లో చెప్పబడి ఉన్నాయి. హనుమంతుడు గురించి నేను చెప్తాను అన్నదానికి ఈ లింక్‌కి చెప్తానన్నాను. హనుమంతుడి యొక్క విచిత్రత ఏమిటీ అంటే, పంచ మహాభూతాలు హనుమంతుడి యొక్క జీవిత చరిత్రలో ఎలాగ సమ్మిళితమవుతాయో చూడండి.

ఏ తత్త్వానికి ఆయన పుట్టాడు? వాయుతత్త్వానికి పుట్టాడు. ఏ తత్త్వాన్ని దాటాడు? జలతత్త్వాన్ని దాటాడు. ఏ తత్త్వం యొక్క పుత్రికను కలిశాడు? పృథ్వి కదా! ఎక్కడ్నుంచి ఎగిరాడు? ఆకాశంలో ఎగిరాడు. ఎవడితో మండించాడు? అగ్నితో. అందుకని ఈ లింక్ చెప్పటానికి మళ్ళా మర్చిపోతా

| | |
|---|---|
| కృతయుగము ... ... ... ... | 17,28,000 |
| త్రేతాయుగము ... ... ... ... | 12,96,000 |
| ద్వాపరయుగము ... ... ... ... | 8,64,000 |
| కలియుగము ... ... ... ... | 4,32,000 |
| మహాయుగము ... ... ... ... | 43,20,000 |
| | x 71 |
| 71 మహాయుగములు ఒక మనువు పరిపాలనా కాలము | 30,67,20,000 |
| | x 14 |
| 14 మనువుల పరిపాలనా కాలము లేక 994 మహాయుగములు కాలము ..... | 429,40,80,000 |
| ప్రతి మనువు పరిపాలనా కాలానికి మధ్య ఉండే 6 మహా యుగసంధుల కాలము ..... | 2,59,20,000 |
| 14 మనువులు యొక్క మొత్తము పరిపాలనా కాలము ఒక కల్పము. ఇదే బ్రహ్మ యొక్క ఒక పగలు | 432,00,00,000 |
| బ్రహ్మ యొక్క ఒక రాత్రి ...... | 432,00,00,000 |
| బ్రహ్మ యొక్క ఒక రోజు ..... | 864,00,00,000 |
| | x 360 |
| బ్రహ్మ యొక్క ఒక సంవత్సరము ..... | 3,11,040,00,00,000 |
| | x 100 |
| బ్రహ్మ యొక్క ఒక 100 సంవత్సరములు కాలము లేక మహాకల్పము ..... | 31,10,40,00,00,00,00 |

నేమోనని గుర్తు చెయ్యమన్నాను. అంచేత ఆ హనుమంతుడి యొక్క ఉపాసన, పంచభూతముల యొక్క ఉపాసనగా మారాలి.

**అంచేత ఈ దేవతా శక్తులు ఒక భారతీయ సంస్కృతికి మాత్రమే సంబంధించినవి కాదు.**

కాని భారతీయ సంస్కృతిలో ఎంత గొప్పతనం ఉంది అంటే, మామూలుగా చిన్న పిల్లలు, ఈ ఆధ్యాత్మికత గురించి లక్షణంలేని వాళ్ళకి కూడా ఈ సంఘటన గుర్తుంది కదా! ఆధ్యాత్మికత గురించి తెలుసుకున్నవాళ్ళు ఆ పంచతత్వ ఉపాసన కూడా చేసేయగలరు. కథలు, మన రామాయణ, మహాభారతాలలో అంత గొప్పతనం ఉంది. అంచేత ఆ యాంగిల్ అర్థం చేసుకోండి. అంచేత షిర్డీసాయి హనుమంతుడ్ని, వినాయకుడ్ని పట్టు కోవటంలో, ఉపాసనచేయటంలో, మనము ఉపాసనచేయటంలో ఎల్.కె.జీ. స్టూడెంట్స్‌కి, పిహెచ్.డి. సూపర్‌వైజర్స్‌కి ఉన్నంత తేడా ఉంది. ఆ తేడా మీలోకి రావాలి. మిమ్మల్ని పోస్ట్ గ్రాడ్యుయేట్స్ ఇన్ సోలార్ కాన్సియెస్‌నెస్‌గా మార్చబోతున్నాను. మరి మీరు కష్టపడాలి దానికి. అంచేత ఈ దేవతాశక్తులన్నీ ఎక్కడున్నాయి? మన శరీరంలోనే ఉన్నాయి. దాన్ని గుర్తించాలి.

అంచేత మన శరీరంలో ఉన్నటువంటి ఆ దేవతాశక్తులన్నిటికీ ఆధిపత్యము ఎవడు వహిస్తాడు అంటే, హనుమత్స్వరూపము గణపతి. అంచేత ఈ రెండూ ప్రక్కప్రక్కలే చాలాచోట్ల ఉంటాయి. ఉండకపోతే వాళ్ళకి ఆ సైన్స్ తెలియలేదన్నమాట. ఏం చేశాడు మహాగణపతి? ఈ పిండాండ బ్రహ్మాండ సమన్వయాన్ని అర్థం చేసుకున్నాడు. కార్తికేయుడికి శివుడు ఏమని చెప్పాడు పాపం ఆయన? ప్రపంచం అంతా తిరుగు అన్నాడు. పాపం ఆయన, ఆయన దృష్టిలో వెరీ ఫాస్టెస్ట్, ఆ నెమలి మీద ఎగిరి అంతా తిరిగాడు. ఈయనేం చేశాడు? తన చుట్టూ తాను తిరిగిపోయాడు. అంటే ఏంటక్కడ? రెండూ ఒకటే అని చెప్పటం. పిండాండము, బ్రహ్మాండము ఒకటే అని.

అది అర్థం చేసుకోగలుగుతే, మీరు ఈ ప్రపంచం అంతా తిరగక్కర్లేదు, ఎక్కడెక్కడికో వెళ్ళిపోవక్కర్లేదు. మీ శరీరాన్ని మీరు అర్థం చేసుకోగలుగుతే చాలు. మీరు తొందర తొందరగా అర్థం చేసుకోవాలి ఈ రెండు నెలల్లోనే. ఎందుకు అర్థం చేసుకోలేరు? మీ శరీరమేగా అది. ఆ దృష్టితో మీరు చూడటం లేదు అంతే. ఇదంతా కూడా స్మృతిర్లబ్ధా. ఏమీ కష్టపడక్కర్లేదు. కాని అర్థమయిన వాడికి సింపుల్‌గానే ఉంటుంది. అర్థంకాని వాడికి కష్టంగానే ఉంటుంది, ఆ పాయింట్‌ని నేను ఒప్పుకుంటున్నాను.

**ప్రయత్నలోపం జరుగుతోంది, అదీ నేను బాధపడేది.**

స్టడీ, స్టడీ మెటీరియల్. దీన్ని గురించి అవగాహన చేసుకోండి మీరు. కాలచక్ర భ్రమణము,

**ఒక సెకండ్ ముల్లు మీరు ఆపేయగలుగుతే మొత్తం కాలం ఆగిపోతుంది.**

అంతేగా, గడియారం ఆపేయాలంటే ఏం చేయాలి మీరు? సెకండ్ ముల్లు పట్టుకుని చూడండి, గడియారం ఆగిపోతుందో లేదో, మీకే తెలుస్తుంది. మీరు గంటల్ని, రోజుల్ని, బ్రహ్మని పట్టకోవక్కర్లే. కాలచక్రంలో ఎవర్ని పట్టుకోవాలి మీరు? ఒక సెకండ్ పట్టుకుంటే చాలు. అంచేత ఉన్మేష నిమిషోత్పన్న విపన్న భువనావళి. ఈ యాంగిల్లో మీరు అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేయాలది. అర్థం చేసుకోవటమే, జరుగుతూనే ఉంది అక్కడ. మీరు ఏమీ చేయక్కర్లేదు. ఆ బొమ్మే ఎప్పుడూ చూపిస్తూవుంటానందుకే ఆ రెండు బొమ్మలూ నేను. అంటే అక్కడ మీరు చేసేదేముంది, మీరు ఏం రీసెర్చ్ చేయాలి, ఏం పుస్తకాలు చదవాలి మీరు? ఏమీ చేయక్కర్లేదు,

1. ఒక విధంగా చూస్తే ఎదురెదురుగా ముఖాలున్న బొమ్మగాను, ఇంకొక విధంగా చూస్తే సిరాబుడ్డీగాను కనిపించే బొమ్మ.

చూడాలంతే మీరు. అందుకే దాన్ని ఏమంటాం మనం, దర్శనము.

షడ్ దర్శనాలు, ఆరు రకాలుగా మీరు దర్శించవచ్చు. మూలాధార చక్రములో దర్శనము, కణాదుడు చెప్పినటువంటి దర్శనము. అంటే ఏమిటి. భౌతిక జగత్తే అంతా అన్నాడు. అక్కడ నుంచి యోగదర్శనము సహస్రార చక్రానికి వెళుతుంది. ఈ మధ్యన మిగతా నాలుగు దర్శనాలు ఉన్నాయి. ఆ 6 దర్శనాలు తెలుసుకుని భగవద్గీతను చదువుతే, భగవద్గీతలో మీకు ఈ 6 దర్శనాలు కనిపిస్తాయి. మరి అది మీరు పట్టుకోవాలి. అలా పట్టుకోవటానికి ప్రయత్నం చేయండి, డిస్కస్ చేయండి మీరు. ఏం చెప్పానో అర్థం చేసుకోండి.

భగవద్గీత విశ్వరూప దర్శనానికి నాంది. ఈ విశ్వరూపాన్ని దర్శించటానికి మీకు పుస్తకాలు అక్కర్లేదు. చూస్తే చాలు. కాని చూట్టానికి, అది చూసినవాడు ఒకడు చెప్తే, బాబూ అది సిరా బుడ్డిలాగ కాదు, ఒక బొమ్మలాగ కాదు, రెండు ముఖాలున్నాయి అని చూసిన వాడు చెప్తేనే, మీకు అది చూడాలన్పిస్తుంది. అంతకంటే ఇంకేం చేయక్కర్లేదు. వాడేదో మీకు సిద్ధాంతాలు బోధించేయక్కర్లేదు. కాని దృష్టికోణము ఎలావుంటుంది? 6 రకాలుగా ఉంటుంది.

**ఈ 6 రకాలైనటువంటి దృష్టికోణాలే భారతదేశంలో షడ్ దర్శనాలుగా ప్రసిద్ధి చెందాయి.**

న్యాయము అందులో ఒకటి. కాని మీరు అలా పుస్తకాలు జోలికి వెళ్ళిపోతారేమో అని నా భయం. మీరు పుస్తకాలు జోలికి వెళ్ళకండి. మీ శరీరములో ఇది ఎక్కడుంది? అది పట్టుకోవాలి. కాని అది పట్టుకోవాలి అంటే, మీకు మొట్టమొదట ఏం రావాలి? ఖండఖండంగా, ఖండఖండంగా మనం చూస్తూన్నటువంటి ఈ ప్రపంచాన్ని,

**అఖండమండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్**
**యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః**

ముందు ఆ దృష్టి అలవర్చుకోండి. యోగదృష్టి. యోగదృష్టి అంటే సమన్వయం, సింథసిస్. అది పై నుంచి క్రిందకొస్తాం అన్నమాట. సహస్రారములో ఈ పతంజలి యొక్క యోగదర్శనము. ఇది కూడ ఒక దర్శనమే. పతంజలి యోగము, విశిష్టమైనటువంటి యోగవిద్య కాదు. షడ్ దర్శనాలలో ఒకటి. అంచేత పతంజలి యోగసూత్రాలను మాత్రమే మీరు చదివితే ఏమీ రాదు. ఎంతొస్తుంది? 1/6 వస్తుంది అంతే. మిగతావి రావు మీకు. తలకాయ ఒక్కటే ఉందనుకోండి, సహస్రారం ఒక్కటే ఉందనుకోండి, చేతుల్లేవు, కాళ్ళు లేవు, ఎలావుంటుంది మీకు, మీ జీవితం? కబంధుడు జీవితంలాగ ఉంటుంది ఏమో! అంచేత ఇది కూడా అసంపూర్ణమైనటువంటి జీవితమే మీరు ఎంత యోగవిద్యను మీరు అర్థం చేసుకున్నా. మనం ఇక్కడ నేర్చుకుంటూన్నది ఏంటి? సమగ్రమైనటువంటి విద్య. ఇదే అరవిందుడు ఇంటెగ్రల్ యోగా అని మొత్తుకుంటే, ఎవడికి అర్థం కాలే.

**ఇంటెగ్రల్ యోగా అన్నా సంపూర్ణమైనటువంటి విద్య అన్నా ఒకటే.**

ఇంటెగ్రల్ అంటే ఒకదానికొకటి. ఒకదానికొకటి, ఒకదానికొకటి కలపటం. ఇంటెగ్రల్ కాలిక్యులస్ అని మేము మేథమెటిక్స్‌లో చదువుతూ వుంటాం. ఇంటెగ్రేషన్ అంటే కలపటం, సమన్వయం, సింథసిస్. ఇదంతా కూడా దేని మీద ఆధారపడివుంటుంది, కాలచక్రం మీద మాత్రమే ఆధారపడి వుంటుంది, ఇది మాత్రము మీరు మర్చిపోకండి.

**కాలచక్రము మీకు అర్థమైపోతే మొత్తము యోగవిద్య అర్థమైపోతుంది.** అందుకే జ్యోతిష్యాన్ని ఏమంటాం మనం? కన్ను అంటాం. సంస్కృతంలో ఒక కొటేషన్ ఉంది, "జ్యోతిషము వేదముల యొక్క కన్ను". కన్ను అది.

వేద పురుషుడికి జ్యోతిష్యము కన్ను.

ఎవడు వేదపురుషుడు? నువ్వే. మళ్ళా వేదపురుషుడ్ని ఎక్కడ్నుంచో తెచ్చుకోకండి మీరు. అందుకే,

**దేవతవై దేవతను మీరు పూజించాలి. దాన్నే న్యాసవిద్య అంటాం.**

**ఏ దేవతనైనా బాగా న్యాసము చేసుకోగలిగేవాడు, సన్యాసి.**

ఇప్పుడు సన్యాసులకి, దేవతలకి అసలు సంబంధమే లేదు. అంచేత చాలామంది శంకరాచార్యుల వారి యొక్క పీఠాల మీద నాతో క్రిటిసైజ్ చేస్తారు. అయన సన్యాసి కదా, పీఠాలెందుకండి, దేవతార్చనలన్నీ ఎందుకండి? ఇప్పుడు మీకు అర్థమైయ్యుంటుంది, అసలు సన్యాసే నిజంగా కరెక్ట్ దేవతార్చన చేస్తాడు. మిగతావాడెవడికీ అసలు తెలీదు దేవతార్చన. ఎంచేత? వాడు సమ్యక్, కరెక్ట్‌గా న్యాసము చేయగలుగుతాడు. ఎంత భ్రష్టుపట్టిపోయాయో మన దేశములో, అనేక మాటలు, అనేక సంస్కృతులు, అనేక సంస్కారాలు, అనేక పీఠాలు. కరెక్ట్ చేసుకుందాం ఆ దర్శనంలో మనం. అంచేత మళ్ళీ నేను చెప్తున్నది, మళ్ళీ మళ్ళీ ఒకే పాయింట్‌కి వస్తున్నాను.

ఈ సృష్టి మొత్తము కూడా కాలచక్ర భ్రమణములో పదము పదార్థముగా మారుట. అంతే, ఇంకేం లేదు. చక్రీయ భ్రమణం జరుగుతూ వుంది. ఈ చక్రీయ భ్రమణములో, కాలచక్రము యొక్క భ్రమణములో పదములు, శబ్దములు పదార్థములుగా మారుతూవుంటాయి.

**మానవజాతి యొక్క అంకురార్పణ 1,92,00,000 సంవత్సరాల క్రిందట జరిగింది.**

వైవస్వత మన్వంతరంలో కలియుగంలో ఉన్నాం. అంటే వైవస్వత మన్వంతరంలో ఒక కోటి తొంభై రెండు లక్షల సంవత్సరాలు క్రిందట జరిగింది. మనము వైవస్వత మన్వంతరంలో ఉన్నాము.

వైవస్వత మన్వంతరం ఎన్ని కోట్ల సంవత్సరాలకి అవుతుంది? ఒక మహాయుగము జరగాలి కదా! ఒక మన్వంతరం పూర్తవ్వాలి అంటే ఇలాంటి మహాయుగాలు ఎన్ని జరగాలి? 14 జరగాలి. అంచేత మన వైవస్వత మన్వంతరం కంటే ముందు వచ్చినటువంటి ఆరు మన్వంతరాల లెక్క ప్రక్కన వదేయండి మీరు.[1] ఒక మహాయుగము అంటే 43 లక్షల సంవత్సరాలు అనుకుంటా. కేలిక్యులేషన్స్ తరవాత చూసుకోండి మీరు. అదేం అంత ఇంపార్టెంట్ కాదు. నేను చెప్పదల్చుకున్నది ఏంటీ అంటే,

**ఒక మన్వంతరకాలంలో మానవుడు యొక్క ప్రవేశము మనం లెక్కపెట్టాలి అంటే, ఈ మహాకాల చక్రాన్ని ఒక సంవత్సరం అనుకుంటే, మానవుడు ఈ మన్వంతరంలో ప్రవేశించి కొన్ని నిముషాలు మాత్రమే అయినది అని.**

చెప్పదల్చుకున్నది అది. అర్థమయిందా నేను చెప్పింది? అనేక కోట్ల కోట్ల సంవత్సరాలలో, వైవస్వత మన్వంతరం మధ్యలో ఎక్కడో మనిషి దూరాడు. అంత వరకు మనిషి లేడు. ఆ మనిషి జంతువువలె ఉన్నాడు.

**జంతువులలో ఉన్నటువంటి అహంకారము, నేను అనేటటువంటి బిందువు, కొన్ని కోట్ల సంవత్సరాల క్రిందటే స్టార్టయింది.**

కొన్ని కోట్లు అంటే, ఖచ్చితంగానే లెక్క పెట్టి చెప్తున్నారు కదా వాళ్ళు. ఒక కోటి 92 లక్షల సంవత్సరాల క్రిందట. ఇంకా కరెక్ట్‌గా అది ఎప్పటికి వర్తిస్తుంది అంటే, 1988కో ఎప్పటికో వర్తిస్తుంది. ఈ మధ్యకాలాన్ని మళ్ళా మనం దీనికి కలుపుకుంటూ ఉండాలి మనం. అంచేత ఎప్పుడు చెప్పినా అదే చెబితే మళ్ళా తప్పవుతుంది. ఆన్ దట్ ఇయర్. మీరు అది కూడా పట్టుకోండి.

1. పద్నాలుగు మన్వంతరాలలో వైవస్వత మన్వంతరము ఏడవది.

ఇక్కడ మీరు ఇంకొక పాయింట్ గుర్తుంచుకోండి, చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. అహంకారము యొక్క ప్రవేశము! అంటే ఏంటి, అహంకారము యొక్క ప్రవేశము అంటే?

**ఈ శరీరము నేను, మిగతా శరీరాలు నేను కాదు అనేటటువంటి భావన ఈ అహంకారం అంటే.**

నేను అనేటటువంటి క్షేత్రము ఎంత వరకూ వ్యాపించి ఉంటుంది? శరీరం వరకే. ఈ శరీరం బయట ఒక మట్టి ఉన్నా, ఒక కణం ఉన్నా కూడా, అది నేను కాదు. అర్థమయిందా చెప్పండి?

అంచేత, ఈ పిండాండము, ఈ మానవశరీరము నేను అనేటటు వంటి భావన మూడు రకాలుగా ఏర్పడుతుంది.

**ఇది ఎక్కడ ఏర్పడింది?**

**చంద్రమండలంలో ఏర్పడింది.**

జాగ్రత్తగా అర్థం చేసుకోండి, దీన్ని తరవాత మళ్ళా వివరిస్తాన్నేను. 1999 డిశంబర్ లోపల మొత్తం సిలబస్ పూర్తి చేసేయ్యాలి కదా. కాని ఇది మీకు నేను చాలాసార్లు చెప్తూనే వచ్చాన్నేను. ఇది మీరు కాస్త క్లారిఫై చేసుకుని, ఆ పుస్తకాలు మీరు గమనించుకొని చదువుకోండి, లేకపోతే తెలుసున్న వాళ్ళని అడగండి.

చంద్రమండలంలో ఈనాడు పరమగురువులుగా పిలుచుకొంటు న్నటువంటి వాళ్ళు, చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి, ఇదంతా కూడా పిండాండ - బ్రహ్మాండ సమన్వయముగా మీరు సమన్వయం చేసుకొగలగాలి ప్రతీ దానికీ కూడా. దేని గురించి నేను చెప్తున్నాను ఇదంతా కూడా. అహంకారము ఏర్పడింది. అంటే, నా యొక్క అహంకారము అనే ఆ చేతనత్వము పదార్థముగా మారింది. నేను చెప్పదల్చుకున్నది ప్రతీది ఇవాళ

నుంచి మీకు ఎమ్మే డిగ్రీ వచ్చేంత వరకూ, సోలార్ కాన్సియస్‌నెస్‌లో నేను చెప్పదల్చుకున్నది ఇంతే. ఏమిటి నేను చెప్పదల్చుకున్నది?

**కాలచక్రగమనములో పదములే పదార్థములుగా మారుతూవుంటాయి. అంతే. అదే వేదము, శబ్దబ్రహ్మము.**

దానినే రకరకాలుగా మీరు అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేయండి. ఆ సమన్వయము ఎప్పుడైతే అర్థమయిపోతుందో, ఒక బల్లి యొక్క అరుపులో ఆ సమన్వయం తెలుస్తుంది. అలిగర్ నుంచి బల్లి చెల్లెలు వస్తోంది అని శిరిడీ సాయి చెప్పగలుగుతాడు, అది సమన్వయమే అది. అంతకంటే ఇంకేం లేదు, ఆ సమన్వయం అర్థమైపోతే, ఏదైనా చెప్పేయొచ్చు మీరు. కాని ఎంత చెప్పాలో, ఎంత చెప్పకూడదో కూడా మీకు అర్థమైపోతూ వుంటుంది. ఇదంతా చెప్పాడుకాని, మిగతావేం చెప్పలేదు. ప్రతీ వాడి యొక్క భవిష్యత్తు చెప్పలేదు. కళ్ళు మూసుకొని నువ్వు అదయిపోతావ్, అదయి పోతావ్ అని ఎప్పుడూ చెప్పలేదు. చెప్పరు కూడా. మీరు అది నేర్చుకోవాలి, అదేగా, అది నేర్చుకోవటానికే మీరు పుట్టారు. తండ్రి హోం వర్క్ చేసేసినట్టు ఉంటుంది, గురువు చేసేస్తే. గురువులు అలాంటి పిచ్చి పనులు చేయరు, మనం అలాంటి పిచ్చి పని చేసినా. చెప్పానుకదా, నేను ఒక కార్టూన్ చదివాను, టీచర్ చూచి, ఏమిరా, ఇవాళ అన్నీ తప్పులు హోం వర్క్‌లో అంది. ఇవాళ నేను చేయలేదు మేడమ్, మా ఫాదర్ చేశారు అన్నాడు. అలావుంటుంది.

పిండాండ - బ్రహ్మాండ సమన్వయంలో, చంద్రగోళము పృథ్వీ గ్రహానికి ఉపగ్రహముగా ఉన్నది. అది అర్థం చేసుకోండి మీరు ప్రస్తుతానికి. సూర్యుడు గ్రహము కాదు, నక్షత్రము. అంచేత మన యొక్క గ్రహముల యొక్క, వారముల యొక్క పట్టికలో టెక్నికల్‌గా సూర్యుడు గ్రహము కాదు, నక్షత్రము. ఇదంతా టెక్నికల్‌గా, ఆ టెక్నికల్‌గా మనం తరవాత ఆలోచిద్దాం. నేను మళ్ళా చెప్పటం మర్చిపోతానేమో అని మీకు ముందు హింట్స్

చెప్తున్నాను. తరవాత మళ్ళా ఎప్పుడో గుర్తొస్తే నేనే దాన్ని కంటిన్యూ చేసేస్తాను. గుర్తుంచుకోండి, సూర్యుడు నక్షత్రము. చంద్రుడు ఉపగ్రహము. మిగతావన్నీ గ్రహాలు. అంటే అర్థమైంది కదా, గ్రహాలంటే ఏంటి, గ్రహించేవి. అది గుర్తుంచుకోండి. ఆ సమన్వయము ఇప్పుడు చంద్రమండలంలోంచి మానవులుగా పుట్టినటువంటి మనకి ఇవాళ పూర్ణిమనాడు అర్థమవ్వాలి. ఈ పూర్ణిమనాడే అది జరుగుతూవుంటుంది.

ఇంకొక విచిత్రమైనటువంటిది సంఘటన గురించి మీరు తరవాత మళ్ళా గుర్తుచేసి నన్ను అడగండి. ఆరెంజ్ బాస్కెట్స్, ఆరెంజ్ రంగులో ఉన్నటువంటి బాస్కెట్స్, అంటే బుట్టలు.

**ఆ ఆరెంజ్ బుట్టల్లోంచి మనం చాలామంది ఆ చంద్రుడులోంచి**
**క్రిందకి దిగాం.**

ఆ రంగే మనకి అడ్డు తగులుతోంది ఇప్పుడు. ఆ రంగే అడ్డు తగులుతోంది అని తెలుసుకోవటానికి సన్యాసులు అందరూ ఆ బట్టలేసు కుంటారు. ఎందుకు ఆ బట్టలేసుకుంటారు? బట్టలంటే అర్థమేంటి?

**వాసాంసి జీర్ణాని యథా విహాయ**
**నవాని గృహ్ణాతి నరోఽపరాణి**
**తథా శరీరాణి విహాయ జీర్ణా**
**న్యన్యాని సంయాతి నవాని దేహీ.** (భ.గీ. 2-22)

చినిగిపోయిన పాతబట్టలను విడిచి మనుజుడు ఇతరములగు క్రొత్తబట్టల నెట్లు ధరించుచున్నాడో, అట్లే దేహియగు ఆత్మయు శిథిలములైన పాత శరీరములను వదలి ఇతరములగు క్రొత్తశరీరములను ధరించుచున్నాడు.

అంచేత ఆ కాషాయరంగుని వదలాలి. కాషాయం దేనికి గుర్తు? ఆ మోక్ష సన్యాసయోగము కాషాయరంగు. చాలా విచిత్రమైనటువంటి

సమన్వయాలు. ఆ సమన్వయాలన్నీ మీరు ఈక్వేషన్ వేసుకుని ఒకచోట పెట్టుకుని వాటిని మీరు కవర్ చేసుకోవాలి. ఇలా 99 లోపల ఎన్ని సమన్వయాలు వస్తాయో! కాని ఈ సమన్వయాలు అన్నీ మీ అంతట మీకే తడతాయి. ఆ తట్టటానికి నాందిగా ఇవాళ చంద్రమండలములోంచి పృథ్వీగ్రహములోకి మనం ఎలా అవతరించామో అర్థం చేసుకోండి.

ఒకప్పుడు పృథ్వీగ్రహము లేదు. కొన్ని కోట్ల కోట్ల సంవత్సరాల క్రిందట చంద్రమండలము లేకపోతే చంద్రగ్రహము ఈ పృథ్వీస్థలంలో ఉంది. ఇప్పుడు పృథ్వి ఎలా ఉందో, అక్కడ గూడా మానవులు ఉండేవారు. ఆ మానవులూ వాళ్ళూ ఎక్కడున్నారో అన్నది చెప్పటానికే మన దేవాలయం తలుపు మీద 49 గంటలు పెట్టాం. అంచేత అవంతాగూడా ఒకదానితో ఒకటి లింక్ అయ్యేవే. అంచేత ఈ సమన్వయం తెలిస్తే మీరు ఆ తలుపులు తెరిచి ముయ్యగానే మీకు అర్థమైపోతూ ఉంటాయి.

సరే, ఈనాడు మనం మాస్టర్స్ అని పిలుస్తోన్న రాబోయే యుగపు మనువు, రాబోయే యుగము అని తప్పు చెప్పాన్నేను, మన్వంతరం. రాబోయే మన్వంతరం యొక్క మనువు, ఆ మనువు యొక్క మంత్రి, రైట్ హేండ్ మేన్. థియోసాఫికల్ సొసైటీ వాళ్ళు వాళ్ళని మాస్టర్ కె.హెచ్, మాస్టర్ మౌర్య అని పిలుస్తూవుంటారు. మనువు - మౌర్య, కె.హెచ్. - మంత్రి. మంత్రి అంటే ఎడ్యుకేషన్ ఇన్‌చార్జ్. ఆ కె.హెచ్. యొక్క ఇన్‌చార్జ్‌లోని ఎడ్యుకేషనే ఇప్పుడు మనం నేర్చుకుంటున్నాం.

ఈ మనువే అక్బర్‌గా పుట్టాడు. మాస్టర్ మౌర్యాయే అక్బర్‌గా పుట్టాడు. పుట్టాక దీన్‌ఇల్లాహీ అని ఇప్పుడు మనం ఏ ఒక వరల్డ్ రెలిజియన్ గురించి అనుకుంటున్నామో అవే బీజాలు పాపం వాటాడు. అంతా అవే. సమన్వయం అంతా మీరు తర్వాత తర్వాత చేసుకుంటూపోతూవుంటే తెలుస్తాయి మీకు.

ఈ మనువు, ఈ ఇన్‌చార్జ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ దీనిని మనము మన సూర్యకిరణ విజ్ఞానంలో ఏం చెప్పుకుంటాం అంటే మొదటి కిరణము, రెండవ కిరణము. మొదటి కిరణము యొక్క పేరు సంకల్పము. బ్రహ్మ యొక్క సంకల్పమే అంటాం కదా! రెండవది ఏంటి? లవ్ - విజ్‌డమ్. రెండూ కలిపి చెప్పాలి.

**ప్రజ్ఞ ఉన్నచోట ఖచ్చితంగా ప్రేమ ఉంటుంది. ప్రేమే ఉంటుంది, ప్రజ్ఞ ఉండదు, లవ్ ఈజ్ బ్లైయిండ్ కరెక్ట్ కాదు.**

అందుకే అవి రెండూ కలిపి చెప్తాం మనం ఎప్పుడూ కూడా. ఒకే నాణానికి రెండూ. జ్ఞానము ఉంటే ప్రేమ ఉంటుంది, ప్రేమ ఉంటే జ్ఞానము ఉంటుంది. తరవాత దాని గురించి ఆలోచించుకుందాం, ఏం చెప్ప బోతున్నాడో. ఈ మనువు, అంటే మాస్టర్ మౌర్య, రాబోయేటటువంటి ఆ సావర్ణికమన్వంతరంలో ఉండబోయేటటువంటి పురహితుడు లేకపోతే ఎడ్యుకేషన్ ఇన్‌ఛార్జ్, వీళ్ళిద్దరూ అప్పుడు ఎలా ఉండేవారు? కోయవాళ్ళగా ఉండేవారు. ఎప్పుడు? అప్పుడు, పృథ్వీగ్రహంలేనప్పుడు.

**ఈ పృథ్వీగ్రహం లేనప్పుడు మనం అంతా చంద్రమండలంలో అద్భుతమైన స్థితిలో ఉండేవాళ్ళం, జంతువులుగా ఉండేవాళ్ళం.**

ఎవరి దగ్గర? ఇప్పుడు మాస్టర్ మౌర్య, మాస్టర్ కె.హెచ్.గా పిలవబడే వాళ్ళ దగ్గర. వాళ్ళ దగ్గర ఉన్నవాళ్ళు మాస్టర్స్‌గా ఉన్నారు ఇప్పుడు. ఆ పరివారం గురించి తరవాత ఆలోచిద్దాం. ఆ సమన్వయం, ఆ బొమ్మలు, మీకు ఇంకో హోమ్‌వర్క్ గుర్తుంచుకోండి. మన నారాయణరావుగారినో,

1. మాస్టారు తాము రాష్ట్రవ్యాప్తంగా స్థాపించిన అనేక అనుగ్రహ వేదపీఠాలు, ఆశ్రమాలు, ట్రస్ట్‌లను పర్యవేక్షించటానికి విబ్యార్ వేదిక్ ట్రస్ట్ ఇంటర్నేషనల్ అనే 27 మంది ట్రస్టీలతో కూడిన ఒక సెంట్రల్ ట్రస్ట్‌ని గుంటూరులో ఏర్పరిచారు. ఈ ట్రస్ట్‌కి శ్రీ ఎమ్.ఎస్.కె. నారాయణరావుగారు కన్వీనర్.

ఎవర్నో అడిగి, అరవిందో ది డివైన్ ప్లాన్ అని ఒకటి ఇచ్చాడు. ఆ బొమ్మ తెచ్చుకోండి. డివైన్ ప్లాన్ అని ఆ మొత్తం గీతలు గీసేసి ఎక్కడ్నుంచి, ఎక్కడ్నుంచి, ఎక్కడ్నుంచి, ఏమేమి వచ్చాయో అని ఒక ప్లాన్ ఇచ్చాడు. మెహర్‌బాబా గూడా ఒక డివైన్ ప్లాన్ ఇచ్చాడు. మన పురాణాలలో గూడా ఒక డివైన్ ప్లాన్ ఉంది. థియోసాఫికల్ సొసైటీ వాళ్ళుగూడా ఒక డివైన్ ప్లాన్ ఇచ్చారు.

**మీకు ఏం ఆశ్చర్యం వేస్తుంది అంటే పేర్లు మార్చారు తప్ప, అందరి డివైన్ ప్లాన్‌లూ ఒకటే.**

ఒకటే అవ్వాలి కదా! అవ్వకపోతే అవి తప్పు. అప్పుడు ఈ గందరగోళాలు ఉండవు. నేను కరెక్ట్ చెప్పానా, మా అరవిందో కరెక్ట్ చెప్పాడా, మా బ్లావెట్‌స్కీ కరెక్ట్ చెప్పిందా అనే ఈ గందరగోళాలు రావు. అంచేత ఆ నాలుగు ప్లానులు మనం సమన్వయం చేసుకుందాం. టేక్ యువర్ ఓన్ టైమ్. నేను రేపే ఇచ్చేయమని అనటంలేదు. అంత మూర్ఖంగా ఏం చెప్పను. కాని మీరు ప్రయత్నలోపం మాత్రం చెయకండి. అనేక సమన్వయాలు చెప్తున్నాను కదా! అది అవగాహన చేసుకోండి.

సరే, అప్పుడు ఏం జరిగిందిట, ఓ నది పారుతోంది. నదికి ఇటువైపు ఒకటి, అటువైపు ఒకటి కోయగూడాలు ఉన్నాయి. ఎంతైనా కోయగూడేలేగా, అంచేత కొట్టుకుంటున్నారు. దేని గురించి చెప్తూ ఇదంతా చెప్తున్నానో గుర్తుందా మీకు?

**కాలచక్రభ్రమణములో అలంకారము మానవశరీర పదార్థముగా ఎలా మారినది? అదీ నేను చెప్పదల్చుకున్నది.**

దాని కోసం నేను మీకు ఈ సమన్వయాలన్నీ చెప్తున్నాను. ఇవి తెలుస్తే తప్ప అది అర్థం కాదు మీకు. ఆ కోయగూడెంలో మౌర్య, అంటే

సావర్ణిక మన్వంతరంలో మనువుగా ఉండబోయేటటువంటి వ్యక్తి, ఉండ బోయేటటువంటి చేతనత్వం, మీరు ఈ లింక్స్ చూసుకోండి, ఎక్కడనుంచి ఎక్కడకు మీకు లింక్ ఉందో.[1] ఈ ఒక్క జీవితం మీరు సక్రమంగా జీవించలేకపోతున్నారు. మీరే కాదు, నేను గూడా! మీరు అనేటప్పటికి మీరేదో పెద్ద కోపం ఏం తెచ్చేసుకోకండి. నేనూ కరెక్ట్‌గా జీవించటంలేదు. కాని అవగాహన చేసుకుంటే సరిపోతుంది. ఎన్ని కోట్ల సంవత్సరాల లింకో అర్థం చేసుకోండి. మళ్ళా అవే చదువుకుంటున్నాం కదా, ఆ మన్వంతరాల గురించే, ఆ మనువు గురించే.

ఒక కుక్క ఉండేది ఆ కోయగూడెపు దొర దగ్గర. దొర అంటారో, నాయకుడు అంటారో, ఏమంటారో మీకు అర్థమవుతోంది కదా భాష. ఒకసారి వేటకు వెళ్ళారు అందరూ. ఉయ్యాలలో ఒక చిన్న కుర్రాడు ఉన్నాడు. కోయగూడెం నాయకుడు యొక్క యువరాజు. ఈ కుక్కను కాపలాగా వదిలేసారు. కుక్కను కాపలాగా వదిలేసిన తర్వాత వీళ్ళు వేటకు వెళ్ళారు అని తెలియగానే ఆ పక్కనే ఉన్నటువంటి కోయగూడెం వాళ్ళు ఏం చేస్తారు? ఎటాక్ అంటారు, ఎటాక్ చేసారు. వాళ్ళు ఎటాక్ చేస్తున్నప్పుడు ఈ కుక్క అక్కడ ఉయ్యాలకి దగ్గరగానే కట్టేసి ఉంది. ఆ పిల్లవాడ్ని వాళ్ళు ఎత్తుకు పోవటానికి చేసేటటువంటి ప్రయత్నంలో ఈ కుక్క ఆ పిల్లవాడ్ని రక్షించ టానికి విశ్వప్రయత్నం చేసింది. కుక్క ఏం రక్షిస్తుంది? కాని చాలా ప్రయత్నం చేసింది. చంపేసారు వాళ్ళు.

**ఆ చచ్చిపోతోన్న క్షణంలో ఆ కుక్క మానవీయ ఆత్మగా మారినది.**

తరవాత ఆ కుక్క ఎవరో చెప్తాను నేను. మీకు నేను చెప్పదల్చు కున్నది అర్థమైంది కదా!

---

1. ఒక కోటి తొంభై రెండు లక్షల సంవత్సరాల నుండి రాబోయేటటువంటి మన్వంతరము వరకూ ఉన్న లింక్.

కాలచక్రములో మనకి కూడా ఇలాంటి అవకాశాలు లభిస్తాయి. ఎలాంటి అవకాశాలు? ధర్మరక్షణకి.

**అందుకని ధర్మయుద్ధంలో ప్రాణాలు కోల్పోవటం అన్నది చాలా గొప్ప.**

రక్షణ అంటే ఆ పిల్లవాణ్ణి రక్షించటమే అని కాదు, ధర్మాన్ని రక్షించటం. అప్పుడు దాని ధర్మం ఆ పిల్లవాణ్ణి రక్షించటం. ఇలాంటి అవకాశం మీకు వచ్చినదో, లేదో ఈ కాలంలో, మీ అంతట మీరే నిర్ణయించుకోండి. నేను చెప్పేటటువంటి సంఘటనలకి ఈ సమన్వయాలు చాలా అవసరం కనక ఇది చెప్తున్నాను నేను. కాని ఆ సమన్వయం చేసుకోవలసినటువంటి, ఈక్వేషన్ వేసుకోవలసినటువంటి బాధ్యత మీది.

**అలాంటి క్షణములు రాకపోతే జంతువులు మానవులుగా మారర్వు. అసంభవం.**

**అలాంటి సంఘటనలు ఎప్పుడు ఎప్పుడు వస్తాయో, అప్పుడు అప్పుడు మాత్రమే జంతు చేతనత్వము మానవీయ చేతనత్వముగా మారుతుంది. అక్కడ కాలచక్రభ్రమణములో ఏమైందో అర్థమవుతోంది కదా!**

రెండో ఇన్సిడెంట్. ఇలాగే ఇంకోరోజు లిజర్డ్స్ ట్రిప్‌లో, ఇప్పుడు ఆ జంతువులు లేవు అని థియాసఫిట్స్ చెప్తారు. అప్పుడు ఉండేవి చంద్ర గ్రహంలో అవి. ఇప్పుడు లేవు. అలాంటి ఒక జంతువు ఆడిస్తూ ఉండేది ఒక పిల్లవాణ్ణి. మళ్ళా సేమ్ స్టోరీ. హిస్టరీ రిపీట్స్ ఇట్ సెల్ఫ్.

**కాలచక్రంలో అవే సంఘటనలు మళ్ళీ మళ్ళీ జరుగుతాయి.**

మళ్ళా వాళ్ళు వచ్చారు. ఈ పిల్లవాణ్ణి ఎత్తుకుపోవటానికి ప్రయత్నం చేస్తున్నారు. ఎత్తుకుపోవటానికి ప్రయత్నం చేస్తూ ఉంటే, ఓ బోట్‌లో వాణ్ణి పడేసి తీసుకుపోతూ ఉంటే, ఈ లిజర్డ్ లాంటిది వెంటపడింది. వెంటపడి,

నదిలోకి గూడా దూకింది. దూకగానే దాన్ని చంపేసారు వాళ్ళు.

**మళ్ళీ అది మానవుడుగా మారింది. ఆ క్షణంలోనే.**

**ఆ క్షణములోనే అంటే, ఇక్కడ మీరు అర్థం చేసుకోండి,**

**మీరు సక్సెస్‌ఫుల్లా, కాదా అన్నది ఇంపార్టెంట్ కాదక్కడ.**

**మీరు రక్షించగలిగారా లేదా, అది ఇంపార్టెంట్ కాదు.**

**మీరు అటెంప్ట్ చేశారా, లేదా? అది ఇంపార్టెంట్.**

**అందుకోసం మీరు ఇదంతా నేర్చేసుకున్నారా, లేదా అనేది నాకు అనవసరం అది. ఎటెంప్ట్స్ కనిపించటంలే నాకు.**

**అంటే మీరు ప్రాణత్యాగం చేసేనంత కష్టపడాలి ఇక్కడ.**

**అదీ నాకు కావలసింది. మీరు ప్రయత్నం ఎంత చేసారు?**

ఇంకొక సంఘటన జరిగింది. అది భూమి మీద జరిగింది. ఎందుకు మళ్ళా భూమి మీదకు వచ్చానో నేను తరవాత చెప్తాను. అట్లాంటిక్ పీరియడ్‌లో, అట్లాంటిక్ పీరియడ్ అంటే ఈజిప్షియన్ పీరియడ్ అనుకోండి మీరు. కరెక్ట్ కాదు ఆ ఉదాహరణ, అనుకోండి. అక్కడ ఒక రాజకుమారుడు, రాజు ఉన్నారు. ఒక సేనాపతికి రాజకుమారుణ్ణి రక్షించే బాధ్యత ఇవ్వబడింది. నేచురల్ కదా, మన జానపద సినిమాల్లో, విఠలాచార్య పిక్చర్‌లో లాగే ఆ రాజకుమారుడు ఉపవనానికి, అంటే గార్డెన్‌కి వెళ్ళి తిరుగుతూ ఉంటే ఎటాక్ చేస్తారు. ఈ ఎటాక్ చేసినప్పుడు అతనికి కావలాగా ఉన్నటువంటి సేనానాయకుడు హోరాహోరీగా తన శరీరాన్ని అతని శరీరానికి అడ్డు పెట్టి రక్షిస్తాడు. ఈలోపల అరుపులు అవీ వినిపించి, సేనానాయకుడు యొక్క మిగతా అనుచరులు, వాళ్ళు వస్తారు, వాళ్ళని చంపేస్తారు. అప్పుడు ఆ యువరాజు, ఆ సేనానాయకుణ్ణి తన చేతుల్లో ఎత్తుకుంటాడు. ఎత్తుకుని

తండ్రి దగ్గరకు తీసుకెళ్తాడు. తండ్రి కాళ్ళ దగ్గర పడేస్తోన్నప్పుడు ఆ సేనానాయకుడ్ని చూసి,

"నీకు ఏం కావాలి" అని అడుగుతాడు ఆ రాజు.

"నీ పద సేవయే".

**ఆ వాగ్దానము ఇప్పటికీ అక్షరాలా గురువులు మాత్రము పాటిస్తున్నారు. ఎప్పుడు, ఎప్పుడు ఆ గురువులు భూమి మీదకు వచ్చినా ఆ సేనాపతి ఖచ్చితంగా ఆ గురువులతోపాటే ఉంటాడు.**

ఇక్కడేం జరిగింది? "సేవ". నీపని నేను చేస్తాను అంతే, ఇంక మిగతా పన్లు నేను చెయ్యను.

ఇంకొక చోట ఏం ఉంది? కుక్కలు అవీ ఎందుకు ప్రాణత్యాగం చేశాయి? "ప్రేమ". రక్షించటానికే, కాని అక్కడ ఏమిటి ఆ జంతువుల్ని మోటివేట్ చేసింది? వీడు నా వాడు. నా యజమాని యొక్క పిల్లవాడు, వాడిని తీసుకుపోతున్నారు అనేటటువంటి ప్రేమ. అంచేత,

**ప్రేమ వల్ల మానవజన్మ పొందవచ్చు**
**సేవ వల్ల మానవజన్మ పొందవచ్చు**
**ఆ రెండు లక్షణాలు లేకపోతే వాడు మానవుడు కాదు. అంతేగా!**

ఇది అంతా కాకుండా చంద్రగ్రహంలోనే ఇంకొక విచిత్రం జరిగింది. అదే విచిత్రము మళ్ళీ మహాభారత యుద్ధములో కూడ జరిగింది. కాని మహాభారత యుద్ధములో సంఘటనని మీకు వదిలేస్తున్నాన్నేను, ఏం జరిగిందో పట్టుకోవటానికి. సరే, చంద్రమండలంలో ఇంకొక విచిత్రం ఏం జరిగింది? ఇప్పుడు జైళ్ళు ఉన్నట్లే అప్పుడు జైళ్ళు ఉంటాయిగా! సరే, ఒక జైలులో ఒక వ్యక్తిని పెట్టారు. వాడెవడు? శత్రుదేశము యొక్క యువరాజు.

ఇంక యువరాజు అనే స్థాయి ఉండదు కదా, కోయగూడేలేగా అవంతా. అంచేత నేను వాడే మాటలకి మీరు ఎక్కువ అర్థాలిచ్చేయకండి. అంచేత యువరాజేం కాదు, శత్రుగూడెం నాయకుడు యొక్క కొడుకు. వాడ్ని జైల్లో పెట్టారు. అంటే అండర్ గ్రౌండ్ సెల్‌లో పెట్టారు. అంటే ఎలాంటి సెల్స్ ఉండేవో మీకు తెలుసుకదా! ఒక కన్నంలాగ, గొయ్యిలాగ త్రవ్వేస్తారు, పైనేమో బళ్ళాలు అవీ పెట్టేస్తారు, ఇంక వాడు పైకి రాలేడు, అందులోనే భోజనాలు అవీ ఇస్తూంటారు, అలాంటిది. అలాంటి సంఘటన జరుగుతూన్నప్పుడు ఈ గూడెంలో జరుగుతూన్నటువంటి రైట్స్ అంటే, పూజలు, కర్మకాండల్ని ఈ శత్రుదేశపు యువరాజు గమనిస్తూ ఉన్నాడు. మెల్లిమెల్లిగా, మెల్లిమెల్లిగా, మెల్లిమెల్లిగా ఏమైంది? వీడు మనస్సు మారిపోయింది. "మా గూడెంలోకంటే ఇక్కడ జరుగుతూన్నటువంటివి చాలా బావున్నాయి."

ఈ లోపల ఏమైంది, ఏ పురోహితుడైతే ఇతని బాధ్యత తీసుకున్నాడో, ఎంతైనా కోయగూడెవు యువరాజే కదా, అంచేత ఇతని ట్రీట్‌మెంట్‌కి ఒక పురోహితుడ్ని ఏర్పాటుచేశారు. అప్పుడే జైళ్ళలో ఎ.బి.సి గ్రేడ్స్ ఉండేవన్నమాట. అంచేత ఆ పురోహితుడు వస్తూవుండేవాడు. ఆ పురోహితుడు ఏంచేశాడు, వీడికి ఫ్రీడమ్ ఇచ్చాడు, "నేను తలుపు వెయ్యనులే, కాని గుర్తుంచుకో, ఈ ఏరియా దాటి వెళ్ళకు బాబు, బావుండదు, నాకు మాట వస్తుంది" అని మూతతీసేసి బయటకు వదిలేశాడు.

ఒకసారి కోయగూడెంలో నిప్పు అంటుకుంది. పురోహితుడు లేడు, ఎవడూ లేడు. వీడు ఆ గీత దాటలేదు. కాలిపోయాడు. ఎందుకు? దాటితే పురోహితుడు మీద అపవాదు వస్తుంది. అంతేకదా! వాడు పారిపోవచ్చు కదా, ఫ్రీగానే ఉన్నాడు. అయినా వాడు వెళ్ళలే.

ఆ క్షణంలో గూడా వ్యక్తిత్వం డెవలప్ అయ్యింది.

దీన్ని ఏమంటాం మనం? సంకల్పశక్తి.

అంచేత మూడు రకాలుగా మానవీయ చేతనత్వం మనం ధరిస్తాం.

ఒకటి "సంకల్పం" వల్ల,
రెండవది "ప్రేమ" వల్ల,
మూడవది "సేవ" వల్ల.

ఈ మూడూ మనం వదిలేశాం.

సంకల్పం ఉంటుంది, చెయ్యం.

ప్రేమ అంటాం కాని, బిజినెస్ చేస్తాం. నువ్వే నన్ను ప్రేమిస్తే నేను చెప్పినట్టు విను. ప్రేమ అంటే ఏం అవ్వాలి? వాడు చెప్పినట్టు నువ్వు వినాలి. అంతేకదా! కాని ఏం చేస్తాం మనం? నువ్వు నన్ను ప్రేమిస్తున్నావా, అయితే నేను చెప్పినట్టు చెయ్యి. నువ్వు చెయ్యకపోతే!

సర్వీస్, అసలు ప్రశ్నేలేదు. ఫొటోగ్రాఫర్ రానిదే సర్వీస్ చెయ్యవు.

ఇదీ మూడు ప్రమాదాలు. ఈ సమన్వయము చాలా జాగ్రత్తగా అర్థంచేసుకోండి. ఈ సమన్వయాన్నే పురుషసూక్తంలో ఆరణ్యాన్ గ్రామ్యాన్ అని హింట్ ఇచ్చి వదిలేశారు వాళ్ళు. ఎంచేతంటే,

నువ్వు పట్టుకోగలుగుతే పురుషసూక్తంలోని 18 సూక్తాలలో మొత్తం బిళ్ళెన్ని వాళ్ళు పెట్టేశారు.

అరణ్యములలో జరిగినటువంటి సంఘటనలు, గ్రామాలలో జరిగినటువంటి సంఘటనలు, అనేకం, హిస్టరీ రిపీట్స్ ఇట్ సెల్ఫ్. మళ్ళా చక్రీయ భ్రమణంలో ఆ కాలము ఎప్పుడొస్తుందో, అవే సంఘటనలు జరుగుతాయి, దానికి ఇంకొక ఉదాహరణ చెప్తాన్నేను.

మహర్దశలు నడుస్తూవుంటాయి జాతకచక్రంలో. శని మహాదశ 19 సంవత్సరాలు అనుకుంటా. శుక్ర మహాదశ 20 సంవత్సరాలు, బుధ

మహాదశ 17 సంవత్సరాలు, ఇలాగ జరుగుతూవుంటాయి. ప్రతీ దాంట్లోనూ ఆ మహాదశ యొక్క భుక్తి, ముందు జరుగుతుంది. శనిలో శనిమహాభుక్తి. బుధలో బుధభుక్తి. ఇది ఓ రెండు సంవత్సరాలు, మూడు సంవత్సరాలు ఉంటాయి. ఎవడైనా ఇంటిలిజెంట్ మనిషి ఆ 19 సంవత్సరాలలో ఏం జరగబోతోందో తెలుసుకోదల్చుకుంటే, ఆ మొదటి భుక్తి యొక్క మూడు సంవత్సరాలు, ఆ దశాభుక్తులు వస్తాయి కదా! అంటే శనిలో శనిలో శని వస్తుంది మళ్ళా. శనిలో శనిలో బుధుడు వస్తాడు. ఆ పీరియడ్స్ మీరు చూసేసుకుని ఏం జరిగిందో చూసుకుంటే, అవే ఎక్స్పాండ్ అవుతాయి మిగతా 16 సంవత్సరాలలో. సైక్లిక్ ప్రోసెస్. అందుకు జ్యోతిషం తెలియాలి. ఇవే రిపీట్ అవుతాయి. ఇప్పుడు నేను చెప్పినటువంటి సంఘటనలే మీకు రిపీట్ అవుతాయి.

ప్రేమ చూపించగలిగేటటువంటి సంఘటనలు,
సేవ చేయగలిగేటటువంటి సంఘటనలు,

సంకల్పం. సంకల్పం ద్వారా కూడా మనం చాలా మందికి సహాయం చేయగలం. ఈ మూడూ మీరు గుర్తుంచుకోండి.

**మీ జీవితంలో ఎప్పుడు, ఎప్పుడు ఇవి ఉపయోగించుకొనేటటువంటి క్షణాలు వస్తే, మీరు ఎప్పుడెప్పుడు మిస్సవుతారో, అంతకంతకు మీరు ఒక్కొక్క అడుగు దిగజారతారు.**

చాలా జాగ్రత్తగా అర్థం చేసుకొని, దీనిని మననం చేసుకొని, గ్రాఫ్‌లాగ గీసుకోండి. మానవజన్మ ఎత్తాం మనం. మానవజన్మ ఎందుకు ఎత్తాం? ఒక టైమ్ పీరియడ్‌లో ఓ 20 లక్షల సార్లు మీరు ఈ పని చేస్తే, మానవజన్మ ఎత్తుతారు అనుకోండి. మనకు 20 లక్షలులాంటి పెద్ద పెద్ద సంఖ్యలు ఎందుకు, ఒక వంద అనుకుందాం. అంటే, వంద సార్లు మీరు ఫలానా పని చేస్తే, అందులో మళ్ళా సంకల్పము 30 పర్సంట్ ఉండొచ్చు,

ప్రేమ ఓ 60 పర్సంట్ ఉండొచ్చు, 60 + 30 = 90. సేవ 10%. ఎనీ రెషియో.

**మొత్తం మీద సంకల్పము, ప్రేమ, సేవ మొత్తం కలిపి 100 అవ్వాలి.**

**మానవజన్మ ఎత్తారు. మానవజన్మ ఎత్తిన తరవాత, మీరు నూట ఒక్క అవకాశాలు కోల్పోయారు. ఏమౌతారు? జంతు జన్మ వస్తుంది.**

చెప్పలేమది. అందుకనే శ్రీకృష్ణుడు శిశుపాలుడికి 100 అవకాశాలు ఇవ్వటం అనేది. శబ్దములే అక్కడ. అంతేగా, దూషణ అనేది ఒక శబ్దమే కదా. చాలా జాగ్రత్తగా మహాభారతాన్ని వాటిని మీరు అర్థం చేసుకుంటే, మళ్ళీ నేను మీకు బాగా అర్థం అయ్యేటట్టు చెప్పదల్చుకున్నది ఒక్కటే,

**మహాకాల చక్రభ్రమణములో పదములే పదార్థములుగా మారతాయి.**

గురువు యొక్క వాక్కులు పదార్థములుగా తక్షణమే మారతాయి. అంతేగా, వాళ్ళ ఆశీస్సులు ఫలిస్తాయి అంటే అర్థం ఏంటి? పదార్థాలుగా మారాయి. అంతేగా! ఎలా మెటీరియల్ అయ్యింది? సైన్స్ తెలుసువాళ్ళకి. ఈ చక్రీయగమనము యొక్క సైన్స్ తెలుసు వాళ్ళకి. అంతకంటే ఇంకేం లేదు. ఆ సైన్స్ మీరూ తెలుసుకోవచ్చు. నేను చెప్పిన ఉదాహరణలన్నీ కూడా ఆ సైన్స్‌ను అవగాహన చేసుకోవటానికే. కాని తమాషా ఏంటో తెలుసా,

**ఈ మొత్తము సైన్స్ మూడే మూడింటిలో లభిస్తుంది మనకి.**

**పురుషసూక్తము, శ్రీసూక్తము, మంత్రపుష్పము.**

వాటిలో మొత్తము సైన్స్ ఉంది. ఇందాక చెప్పాను కదా. కాని వాళ్ళు ఏం చేశారు? టూకీగా చెప్తారు. అంతకంటే ఏం చెప్పగలరు వాళ్ళు? 18 సూక్తాలలో ఈ మొత్తము సృష్టి రహస్యాన్ని చెప్పాలంటే అంతకంటే వాళ్ళు ఏం చెప్పగలరు?

అంచేత, పురుషసూక్తము శ్రీసూక్తము, మంత్రపుష్పము మరి మీరు కంఠతా పట్టేసి ఉన్నారు కనక, వెనక నుంచి, ముందు నుంచి చెప్పేయగలరు అనుకుంటాను. లేకపోతే మరి మీరు అది కంఠతా పట్టండి. లేకపోతే నేను ఏం చేసేది? నేను ఏం చేయగలను? మీరు అది చేస్తే కదా, నెక్స్ట్ స్టెప్ వచ్చేది. అది కూడా మీరు అర్చనలో చేయాలి. అందుకనే నేను చాలా సార్లు చెప్పాను, నైట్ అండ్ డే అది తెరిచి ఉంచుతాను, మీరు ఉపాసన చేయండి అంటే, "మాకు వీల్లేదు". మంచిది బాబూ! నేను చెప్పాను,

**చాలా జాగ్రత్తగా ఉండండి, ఇచ్చిన అవకాశము, ఇక్కడ ప్రతీ గంట ఒక జన్మే మీకు.**

ఎంచేతంటే, ఏదయితే మీరు బయట చేయలేరో, ప్రతీగంట లోనూ మీరు ఆ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు, బయట కాలేజీకి వెళ్ళాక నేను ఇదంతా చెప్తే, తంతారు నన్నక్కడ. మరి అక్కడ చెప్పలేను కదా! కాని ఇక్కడ? అంచేత మీరు ఎంత నెగెటివ్ మార్కు్స వెళతాయో జాగ్రత్తగా ఉండండి. చాలా చాలా జాగ్రత్తగా ఉండండి.

నాకు ఒంట్లో బావుండలేదు మాష్టారు,
నాకు తలనొప్పిగా ఉంది మాష్టారు,
మా బంధువులు వచ్చారు వాళ్ళతో మాట్లాడుతున్నాను మాష్టారు!

**మాట్లాడుకోమ్మా! మార్కులు అలా టక టక టక టక టక బేరోమీటర్ పడిపోతుంది, పేరాసిటమాల్ వేస్తే టెంపరేచర్ తగ్గినట్లే.**

చాలా జాగ్రత్తగా ఉండండి. అందుకనే రెండు నెలల, ఎన్ని రోజులుంది? 6 రోజులు (2000 సంవత్సరానికి). మూడు నెలలు కూడా లేదు. కాస్త అవగాహన చేసుకుని కష్టపడండి. కాని గాభరాపడకండి. మీరు అర్థం కాకపోతే అర్థమయ్యేటట్లు చెప్పటానికి నేను ఉన్నాను కదా! కాని

ప్రయత్న లోపం చేయకండి. నేను ఇప్పుడే చెప్పానుకదా, మీరు రక్షించ గలిగారా, లేదా? చేయగలిగారా లేదా అనేది ప్రకృతి ప్రశ్నించదు. ప్రయత్నం నువు చేశావా, లేదా? కేవలం అది మాత్రమే చూస్తుంది. కాని ప్రయత్నం చేసినట్లు నటించినా లాభం లేదు ప్రకృతిలో. అంచేత ఆ పాయింట్స్ ఇవాళ చెప్పినవి మీరు చాలా జాగ్రత్తగా అర్థంచేసుకోండి.

**కాలము ఒక చక్రీయ గమనములో ఉన్నటువంటిది.**

**కాలమే ఆకాశము లేక అవకాశముగా మారుతుంది.**

రాత్రి బ్యాంక్ కావాలన్నా మీకు తెరిచుండదు. అంటే మీరు ఏవైనా పిస్టల్స్ అవీ తీసుకుని తెరిపిస్తే తప్ప, అది వేరే విషయం. అంతే కదా! అంచేత కొన్ని కొన్ని పనులు మీరు రాత్రి మాత్రమే చేయగలరు. అంటే, కొన్ని అవకాశాలు రాత్రుళ్ళు మాత్రమే వస్తాయి, కొన్ని కొన్ని అవకాశాలు పగలు మాత్రమే వస్తాయి. ప్రతీ పనీ కూడ పూజవలె చేయాలి అని యజ్ఞవిద్య తెలుపుతుంది. దాన్నే యజుర్వేదము అంటాం.

రాత్రి చేయగలిగేటటువంటి పనులన్నీ కూడ కృష్ణయజుర్వేదము.
పగలు చేయగలిగేటటువంటి పనులన్నీ కూడ శుక్ల యజుర్వేదము.

కాని ఇప్పుడు అసలు ఏ పనీ మనం చేయటంలేదు. ఎంచేత? వర్క్ ఈజ్ నాట్ వర్షిప్. మనం చేసేటటువంటి ఏ పనీ కూడ, పూజలాగ చేయటంలేదు కాని భారతీయ ఆధ్యాత్మికత ఏం చెప్తోంది?

**ప్రతి పనిని కూడ పూజలాగ చేయండి.**

**అంచేత, ఈ కాలచక్రభ్రమణంలో, ఒక్క సెకండ్‌లో ఏమి జరుగు చున్నదో, మొత్తము మహా మహా మహా మహా మన్వంతరాలలో కూడా అదే జరుగుతున్నది.**

వింటానికి చాలా ఆబ్సర్డ్‌గా ఉంటుంది ఇది. పిచ్చి మాటల్లాగ ఉంటాయి. ఏం చెప్తున్నానో అర్థమయిందా. ప్రేలాపన, పిచ్చి ప్రేలాపన ఏం చెప్తున్నాను నేను?

**ఒక సెకండులో ఏమి జరుగుచున్నదో,**
**అదే మహా మహా మహా మహా మన్వంతరాలలో కూడ జరుగుచున్నది.**

ఈ సమన్వయం కావాలి. ఈ సమన్వయానికి సినిమాలు మీకు చాలాబాగా ఉపయోగపడతాయి. ఒక స్ట్రెయిట్ లైన్‌ని మీరు చూసినా ఉపయోగపడుతుంది. ఒక గీత గీచాం మనం. ఇక్కడ నుంచి ఇక్కడ వరకు గీత కనిపిస్తుంది. కాని మీరు మేగ్నిఫైయింగ్ లెన్స్ పెట్టుకుని చూస్తే, ఆ గీతలో మధ్య మీకు కట్స్ కనిపిస్తాయి. కంటిన్యూటీ లేదక్కడ. కణము, ఇంకో కణము, కణము, కణము, కణము, కణము, కణము, ప్రతీ కణము కూడ పూర్ణమే. పరిపూర్ణమే. అది ఈ పూర్ణిమనాడు మీరు అర్థం చేసుకోవాలి,

**కాలము యొక్క పరిపూర్ణత.**

ఆ మహాకాల చక్రవర్తిత్వానికి మీరు ఈ డివైన్ లైఫ్ సైకిల్ అర్థం చేసుకోవాలి. ఇందాక నేను చెప్పిన సంఘటలన్నీ కూడ ఈ రోజు జరిగాయి. ఈ రోజు ఇందాక నేను చెప్పిన ప్రతీ సంఘటనా జరుగుతుంది. ఇంకా జరగబోయే సంఘటనలు కూడా జరుగుతాయి. ఆ సమన్వయం మీరు పట్టుకోగలగటం వల్లే, ఋషులు, దేవతలు, గురువులు ఏం జరగబోతోందో చెప్పేయగలుగుతారు. సమన్వయమే అంతే. ఇప్పుడయితే సినిమాల్లో చాలా మంది రాబోయే డైలాగ్ చెప్పేస్తారు. చాలామంది ఎక్స్‌పర్ట్స్ అయిపోయారు. గురువులూ అంతే. అది నొప్పం ఉంది ఎక్కడ? అవి మీరు నేర్చుకోండి, ఈ సమన్వయం. దానికి మీరు అతి త్వరలో మీరు, ఈ 4 ఫొటోలు తయారు చేసుకోవాలి.

ఒకటి, డివైన్ లైఫ్ ప్లాన్ అరవిందోది ఒక బొమ్మ ఉంది. మెహర్‌బాబాది ఒక బొమ్మ ఉంది. థియసాఫికల్ సొసైటీది ఒక బొమ్మ ఉంది. మన పురాణాలలో ఉండేటటువంటి బొమ్మ సరే అది ఒక బొమ్మలాగ ఎక్కడా ఉన్నట్లు నాకు గుర్తులేదు, ఎక్కడా చూడలేదు. కానీ కనీసం ఈ మూడూ మీరు పట్టుకోగలుగుతే చాలు. ఈ యాంగిల్ అర్థం చేసుకోండి. అర్థం చేసుకున్నాక, మళ్ళీ చాలా జాగ్రత్తగా మంత్రజపములోని చక్రీయ భ్రమణాన్ని జ్ఞప్తి చేసుకోండి. మంత్రజపం ఎలా త్రిప్పుతాం మనం? మాలే కదా! ఆ మంత్రము యొక్క అధిదేవత ఏమవుతుంది, పదార్థంగా మీకు సాక్షాత్కరిస్తుంది. అంచేత ఈ చక్రభ్రమణములోనే ఆ దేవత యొక్క స్వరూపము ఉంది. అంచేత మంత్రమే దేవతాస్వరూపం అని కూడా అంటూవుంటాం మనం. శబ్దమే పదార్థముగా మారింది.

### ఇదంతా ఎందుకు చెప్తాను?

**మీరు కూడా ఒక మంత్రమే. పదార్థంగా మారారుకదా! అంచేత ఖచ్చితంగా మీకు మీదైన ఒక శబ్దము అంతరిక్షంలో ఉండేవుంటుంది. లేకపోతే ఈ పదార్థము ఏర్పడదు.**

**ఆ శబ్దము యొక్క బేసిస్ తెలుసున్నటువంటి గురువులు మంత్రదీక్షలో ఆ మంత్రాన్ని మీకు ఇస్తారు.**

అనలు మంత్రదీక్ష అది. ఈ మంత్రాలు మంత్రాలేం కావు. అది తెలుసున్నటువంటి గురువు మనకి లభిస్తే ఆనందం.

అలాంటి గురువులు రాబోయే రెండు నెలల్లో; ఈ విధమైనటు వంటి విద్యను మనం పాటిస్తే, పరిగెట్టుకుంటూ మన దగ్గరకి వస్తారు. అదీ మనం చేసేది. ఎంత పెద్ద పని చేస్తున్నామో అర్థం చేసుకోండి. మీరంత నీరసంగా ఉంటే ఎట్లా? మీరెంత ఉత్సాహంగా ఉండాలసలు? మీరేం

చేస్తున్నారో మీకు అర్థమవుతోందా? కాని మీకు తెలిసినా తెలియకపోయినా అది జరుగుతోంది. ఇప్పుడు లేబరేటరీలో చాలా సార్లు ఏం చెప్తున్నామో చెప్పం. ఇప్పుడు మనం ఏదో మందిరం ఏదో కడుతున్నాం అనుకోండి, వాళ్ళకి చెప్తాం, నువ్వు ఇక్కడ తవ్వవయ్యా, నువ్వు ఇక్కడ తవ్వవయ్యా అని. ఎక్కువా తవ్వకుండా, తక్కువా తవ్వకుండా వాడు చెప్పినట్టు తవ్వితే చాలు. కాని మీరు అలా తవ్వకండి. అర్థం చేసుకుని తవ్వండి.

మళ్ళీ ఏం చెప్పానో అర్థమైందా? ఇంత చెప్పి చివరకి నేను చెప్పింది ఏంటి? కాలచక్ర భ్రమణంలో పదములే పదార్థాలుగా మారుతాయి అనే విద్యను మనం అవగాహన చేసుకుంటున్నాం. ఖచ్చితంగా గురువు మీకు ఇచ్చినటువంటి శబ్దము ఇంకోకళ్ళకి ఉపయోగపడదు. మీ శబ్దం వేరు, ఇంకోళ్ళ శబ్దం వేరేగా! మీ మంత్రం వేరు. అందువల్ల చెప్పరు. చెప్తే ఏం లాభం? మీకేం లాభం? కుదరదు కదా! అదంతా పోయి, చివరకి ఎలాంటి స్థితికి, ఎంత దుస్థితికి వచ్చామో తెలుసుకదా!

అంచేత, కాస్త జాగరూకతతో, ఈ పది, పదిహేను రోజులు మీరు జాగ్రత్తగా మలుచుకోగలుగుతే, ఈ శబ్దవిద్యను మీకు చెప్పేస్తాను. ఇదంతా కూడా ఏ ట్రియటైజ్ ఆన్ కాస్మిక్ ఫైర్, అందులోంచి చెప్తున్నదే. జ్వాలాకూల్ మహర్షి అంటే సావర్ణిక మన్వంతరములో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఇన్‌చార్జ్ యొక్క ప్రధాన శిష్యుడు. మరి మీరో? ఆయన యొక్క ప్రధాన శిష్యులుగా మారవచ్చు. మరి ఆ పుస్తకం మీరు చదువుతున్నారు అంటే అంతేగా! మరి చదవకపోతే ఆ అవకాశం కోల్పోతారేమో!

అలా అంటే మీరు చాలా మంది నన్ను అడగొచ్చు, మరి మేం హైదరాబాద్‌లో ఉన్నాం కదా! అదేగా గందరగోళం నీ మనస్సులో వచ్చేది. నేను అక్కడెక్కడో ఉన్నాను కదా, మరి నేను? నువ్వేం కంగారు పడకు ఇక్కడున్న వాళ్ళూ ఏం చెయటంలేదు.

మనకు ఎప్పుడూ ప్రాబ్లమ్ ఎప్పుడొస్తుంది అంటే, వాళ్ళకేదో లాభం వస్తుందనేగా! సో, ఆ గ్యారంటీ నేను ఇస్తున్నాను.

రెండవది, ఇక్కడున్న వాళ్ళకి. కొన్ని బాధ్యతలు నేను చెప్పింది మీరు సక్రమంగా పాటించగలుగుతే, ప్రపంచానికి చాలా ఉపకారం చేసిన వాళ్ళు అవుతారు. అందరూ, వింటోన్న వాళ్ళు అందరూ గమనించుకోండి. చెప్పినటువంటి విషయాలు జాగ్రత్తగా, అదే క్రమములో మీరు పాయింట్స్ లాగా వ్రాసేసేయండి. టేప్ చేసిన దాన్ని ఇమ్మీడియేట్‌గా టేప్ చేసి, పంపిం చేయండి. ఏ రోజుకారోజు పంపించేయటం మంచింది.

డబ్బవుతుందంటారు, నాకు ఎప్పుడూ అర్థం కాలేదు, డబ్బుకు, దీనికి లింక్ పెడతారు ఏంటో అని. డబ్బే ముఖ్యం అనుకుంటే డబ్బు సేవ్ చేసుకోండి మీరు. ఒక రోజు పోయిందంటే, కొన్ని మహాయుగాలు దాటి పోతున్నాయి మొర్రో అని నేను చెప్తూవుంటే, ఏడు రోజులదీ కలిపి ఒకసారి పంపిస్తాం మాష్టారు! మంచిదమ్మా! అలాగే పంపించుకోండి. నేను చేయగలిగేది ఏమీ లేదు. మీకు ఏమీ అర్థం కావటం లేదు.

కాని ఒక రహస్యం చెప్తాను, మీరు కంగారు పడకండి, నాకూ అర్థం కావటంలేదు. అంచేత,

ఓం............

స్వస్తి.

# డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సాహిత్యం

❋ ❋ ❋

| | | |
|---|---|---|
| 1. | గాయత్రీ రామాయణము | 30.00 |
| 2. | గాయత్రీ గీత, వేదములు, ఋక్కులు | 35.00 |
| 3. | గాయత్రీ ఉపనిషత్ | 30.00 |
| 4. | గుప్తవిద్య (సీక్రెట్ డాక్ట్రిన్)- ఒక పరిచయం | 45.00 |
| 5. | ఆధ్యాత్మికత లక్ష్యము - అనుగ్రహ మాలామంత్రము | 35.00 |
| 6. | జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీదేవి ధ్యానవిధానము | 10.00 |
| 7. | శ్రీమహాకాల చక్రవర్తి పట్టాభిషేకము | 25.00 |
| 8. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి - (3 భాగాలు) | 150.00 |
| 9. | భగవద్గీత - దీక్షలు | 180.00 |
| 10. | చేతనత్వ విజ్ఞానము | 75.00 |
| 11. | జగద్గురు నవరాత్రులు | 50.00 |
| 12. | సమర్థ సద్గురు స్పర్శ | 90.00 |
| 13 | ఆసన, ప్రాణాయామాలు | 15.00 |
| 14. | రామరక్షా స్తోత్రము | 20.00 |
| 15. | శ్రీనివాసవిద్య | 30.00 |
| 16. | నవ్యయుగావతరణకి ఏకాదశ పుష్పాలు | 18.00 |
| 17. | అఖండ గురుచేతనత్వము | 108.00 |

ప్రతులకు:

వి. సీతారాముడు,
విశ్వకర్మ పబ్లికేషన్స్,
శ్రీరామ్ చిట్స్ కాంప్లెక్స్, నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం - 534 002, ప.గో. జిల్లా. ఫోన్: (08816) 35911 (నివాసం)

బిందువులో సముద్రం దూరిపోయింది అని భక్త కబీరు చెప్తే, అది ఎలా సాధ్యం అని మనకి అనిపిస్తుంది. కాని అఖండ గురుచేతనత్వం మానవశరీరాన్ని దాల్చి మనముందు నడయాడుతూ ఉంటే, ఆ వ్యక్తిత్వపు కార్యాచరణ చూస్తే, కబీరు చెప్పిన వాక్యం అంత ఆశ్చర్యాన్ని కలిగించదు.

2000 సంవత్సరంనాటికి మానవసమాజంలో ఏర్పడబోతోన్న అస్తవ్యస్త పరిస్థితులను ముందుగానే ఊహించిన హిమాలయాలలోని ఋషిమండలి యొక్క కోరికకు స్పందనగా, సిరిస్ నక్షత్రం నుండి ఆవిర్భవించినట్లు చెప్పబడుతోన్న డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి జీవితాన్ని పరిశీలిస్తే, అన్ని రంగాలలోనూ విశేష ప్రజ్ఞాపాటవాలను చూపించే వీరు, చాలా సందర్భాలలో చిన్న పిల్లల సలహాలను కూడా పాటించడం మనకు ఎంతో విస్మయాన్ని కలుగజేస్తుంది.

ఉడుతతోను, హనుమంతుడితోనూ కూడా కలిసి పనిచేయగలగాలి అని తన దగ్గరకి వచ్చే సాధకులకు చెప్తూ, సమాజంలోని అన్ని వర్గాల వారితో కలిసి మహాభారతాన్ని (గ్రేట్ ఇండియాని) నిర్మించటానికి సామూహిక ప్రయత్నం చేస్తున్న ఒక మార్గదర్శక వ్యక్తిత్వం,

డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు